శ్రీరస్తు.

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః.

శృంగార ఉషాకళ్యాణ నాటకము.

ఇది


గుంటూరు జిల్లా,
వంగవోలుతాలూకాలోచేరిన అమ్మనబ్రోలు గ్రామవాస్తవ్యులును
కమ్మవంశజులు నగు

నాగినేని వేంకటకవిగారిచే

రచియింపఁబడి

దుగ్గిరాల,
ప్రబోధినీ ముద్రణశాలయందు
వ. నిరంజనశాస్త్రిగారిచే ముద్రింపఁబడినది.

దీని వెల 0—11—0



నాగినేని వేంకటప్పయ్య.

ఉషా నాటకమునందు వచ్చు పాత్రములు.

సూత్రధారుడు, నటి	బలిచక్రవర్తికుమారుడు, శోణపురిరాజు
వేశ్యలు	సభలో నటించు స్త్రీలు
ఈశ్వరుడు	కైలాసాధిపతి
ఉషా	బాణాసురుని పుత్రిక
చిత్రరేఖ	ఉషాకన్య చెలికత్తె
అనిరుద్ధుడు	మన్మధునికుమారుడు
రుక్మలోచని	అనిరుద్ధుని భార్య
కుంభాండుడు	బాణునిమంత్రి-చిత్రరేఖతండ్రి
చోప్దార్	బాణునిసన్నిధి భటుడు
నారదుడు	కలహాభోజనుడు
రత్నవల్లి	బాణునిభార్య
మన్మధుడు	కృష్ణునికుమారుడు
బలరాముడు	కృష్ణునిఅన్న
కృష్ణుడు	వసుదేవుని పుత్రుడు
బందికాపరి	బందిఖానా కాపాడువాడు.

ఇంకా సందర్భానుసారముగా కొన్నిపాత్రలురావచ్చును.

తప్పొప్పుల పట్టిక

పుట	తప్పు	ఒప్పు
3	కల్మపాసుర	కల్మషాసుర
5	గతవాదిత్య	గీతవాదిత్య
7	ఖేకగా	భేకగా
8	నట్లుత్తపురంబున	నట్లంతఃపురంబున
11	ద్వైమమాయ	ద్వైనమాయు
16	నీరజాక్ష	నీరజాక్షి
16	మదవాంశ	మదవాంస
17	విరహాజనపూరస	విరహాజనమాగ్నస
18	ఝబర్ర	ఝబ్బఱర
21	సుంధరిపురుష్ళను	సుందరపురుషులను
22	శౌరిమవ్వడు	శౌరి ముద్దుమన్కడు
30	దీంగ	దీర
32	భాలారతి	చాలారతి
36	ప్రాధించినను	ప్రార్థించినను
37	భీవిమచస్తని	భీలిమచస్తని
39	నిమనిబలిక్రితివి	దోషమని బలిక్రితివి
41	జేమిమో	జేరుముమో
43	జూపగవర్యాద	జూవకవర్యాద
43	యింతిన నొప్పించి	యింతినొప్పించి
46	వలదదీసారి	వలదీసారి
46	దిట్టుతు	గట్టుదు
46	లేడరయేమి	వేడరయేమి
52	ఖాచ్చుమన్న	వచ్చుచున్న
54	వారిజాక్ష	వారిజాక్షి
55	గాదువారలలరా	గాదువారలుగలరా
57	మనోజుఖ	మనోజుల
58	చెలిమిబాసిన	చెలిమిబాపిన
70	ముప్పూటికిమ్ముము	ముప్పూటికినమ్ముము
71	రంత	నిరంతర

శ్రీరస్తు.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీ శారదాంబాయైనమః.

శృంగార ఉషాకల్యాణ నాటకము.

ఇష్టదేవతా ప్రార్థనము.

కవి వంశావళి.

శ్రీ రమ్యా ధరనీరజ
సారము చవిజూచి విడువ సమ్మతి లేకన్
కూరిమి తనయెద దాల్చిన
శౌరిని గొనియాడువాడ సంతత మాత్మన్.

సీ. పార్వతీశ్వరులను పలుమారు గొనియాడి
వనజాసనుని భావమున దలంచి
శ్రీ వాణి రాముల సేవించి మది నవ
గ్రహముల పూజించి ప్రస్తుతించి
గజరాజవదనుని భజియించి యాంజనే
యుని హృదాబ్జంబున వినుతి జేసి

వినుపింతు మద్వంశవిధము కమ్మకులాబ్ధి
శశి నాగినేని వంశజుఁడు ఘనుఁడు

రమణయాఖ్యుండు పిచ్చమ్మ రమణియందు
తనయులను మువ్వురను గనె దనర క్రిష్ణ
వేంకటనృసింహ రామయ విమలయశుల
ధర్మగుణులను సుజ్ఞాన ధైర్యవరుల

కం. ఆమువ్వురిలో క్రిష్ణయ
నాముఁడు లింగమ్మయందు ననుఁగనె కవితా
కాముని వెంకటనాముని
శ్రీమనసోల్లాస దాస చిరతరయశునిన్

వ. ఏను శృంగార రసప్రధానంబగు నొక నాటకస్వరూపంబుగా రచింపంబూని నిఖిల వేదపారాయణుండగు సూతుండు శౌనకాది మునులకు చెప్పినవిధంబున శృంగార వృషాకళ్యాణంబు రచించెద కథాక్రమం బెట్టిదనిన.

ప్రస్తావన.

సూత్ర = ఉత్పలమాల.

శ్రీరమణుండు మానిజనసేవితు డుజ్జ్వలమూర్తి కీర్తి వి
స్తారుడు సర్వశక్తిభృతసారుడు లోకకృపామయుండు సా
కారుడు కల్మషాసుర వినాశకుడు దాసనుపోషణాత్ముడం
భోరుహనేత్రు డీసభకు పూర్ణసుఖాయువు నిచ్చి బ్రోవుత

వ. ఓనటీ నీయలంకారము సంపూర్ణంబయిన నొకసారి యిటు రమ్ము.

నటి—యిదో వచ్చితి నేమియాజ్ఞ సెలవిమ్ము.

సూత్ర=దర్వు=జంఝూటి=రూపకం.

చెలియ చందుకపెట్టెలో ముకురి జలజమునున ఏఁ కలికినీగము వేశిపంపిన కారణమేమీ ॥చెలి॥

నటి =దర్వు.

సూత్రధార నామనోహర సుందరగాత్రా రాత్రికినిను రమ్మని భావ రసముజూపితి ॥సూత్ర॥

సూత్ర = దర్వు.

నన్నిలాడిపెట్టెకునొక వైపునందునా పన్నగమును వ్రాశినయా భావమేమిటీ ॥ చెలి॥

నటి = దర్వు.

పవనముసోకిక మలము దెరున పగ లెపత్తువనీ పవనముజొరకుండు

పటుల ఫణిన్మివాసితీ ॥సూత్ర॥

సూత్ర = దర్వు.

నీవు కొండవవేపుశివుని నిలువన్వ్రాశినా భావమేమి తెల్పునాకు బాలికామణీ ॥చెలి॥

నటి = దర్వు.

భావజుండు బాణమునకు పరువుదోలునని ఆవేపున శివునిరూపు మటుల వ్రాసితీ ॥భావ॥

సూత్ర = దర్వు.

అతివమణాడవవేపునీవు యాంజనేయుని ప్రతిమవ్రాశినసంగతేమి భామినీమణీ ॥అతి॥

నటి = దర్వు.

స్నానమునకు భానురశ్మిసోకకుండగా ప్రాణనాథయాంజనేయుని ప్రతిమవ్రాసితీ ॥స్నాన॥

సూత్ర = దర్వు.

అంగననాల్గోవేపునసంపెంగరూపము రంగుగలిఖియించినట్టి రమ్యశేఖటీ ॥అంగ॥

నటి = దర్వు.

వనజరసముకొరకు తుమ్మెద వచ్చునే మోనసీ గనుగొనిరాకుండ చంపకమువ్రాశితీ ॥వన॥

సూత్ర—ప్రాణేశ్వరీ యీలాసీనర్మగర్భిత నరసంబెరుంగనైతి గదా

నటి—నాథా నానర్మగర్భితంబె యెరుంగకున్న యీనాటక సూత్రధారి

ప్రస్తావన.

తెనంబేలా వహించితిరి.

సూత్ర—మధురవాణీ యెటువంటి రసికురాలవు నాసఖివైయుండిన నాటకసూత్రధారి తనంబవలంభించుట కేమిసంశయము.

నటి—అదియట్లుండనిమ్ము జనులందరు మననాటకశాలయందు నందులేకనిండియున్నవారలు యేమిచిత్రము.

సూత్ర—యీచిత్రమేమిగదనా వినుమీవేళ రాత్రిమన యాంధ్ర నాటక సమాజమువారు అస్మన్నగరులు గ్రామవాసులును కమ్మవంశజులును నాగినేని క్రిష్ణయచౌదరిగారి పుత్రుండునునగు వెంకటకవిగారిచే రచింపంబడిన శృంగారవృషాకల్యాణ నాటకమిచ్చట యాడునట్లు ప్రకటించినందున జూడవచ్చినవారు.

నటి—అట్లయిన యీరసికజన సభనుంజూడ వీరలమనంబు రంజింపదగి నయుంద వృషాకల్యాణమేయని నామసంబునదెల్చినను యీధీరవర్యుల ప్రేమాల నొక్కటోపంబయిన తీరుంపునట్టుల నాటకము నిర్వహింపునాదరంబా?

సూత్ర—నీదరంబుగాక బోవుటకు గతవాదిత్య నృత్యానాంత్రయం సంగీతముచ్యతే యది నీ గానం బెన్నాని రంజింపదు.

నటి—ఆటపాటలులేని నాటకమే బాగనిదలంచు వీరి నెట్లురంజింపగలము

సూత్ర—ఆటపాటలులేనిది నాటకమే గాదుగదా యెంత వేళ మనలోపంబున్నను యీసభవారు రసికులగుటచే తప్పువిడనాడి యొప్పును గ్రహింతురుగాన వృథాకాలహరణంబు సేయుటమాని లోపలకుంజని నాటకారంభ ప్రయత్నము సేయుదమురమ్ము.

(అనియిరువురు వెళ్లుచున్నారు.)

శృంగార ఉషాకళ్యాణ నాటకము.

ప్రథమాంకము.

రంగము.

(బాణాసురునికోట.)

(బాణుడు కూర్చునియుండ మంత్రి వెంట కూర్చునియుం
డచోప్దారు నిలచియున్నాడు.)

బాణు—హే మంత్రిపుంగవా మనశృంగార సభకు భటవట గాయకా
ద్యఖిల పరివారబృందములు వచ్చియున్నవా?

మంత్రి—అందరు వచ్చియున్నారు.

(వేశ్యలు ప్రవేశించుచున్నారు.)

(ఒకరి నొకరు పిలచుకొనుచున్నారు.)

దర్వు = బేగడరాగం = ఆది

రావె రావె రాజీవాక్షమన రాజుకొల్వునకు బోవాలెయీవేళ మరి నీవు నీవు నీవు ॥రావె॥ సారంగపిటిల్ మేల్ మొరుసింగ్ మ్నాదం గ మారపమామణీని దెమ్మ నుమయెమ్మెలాడి ॥రావె॥ కొమ్మవే గమ్మతా ళంబుచెం మ్మనన్ బ్రోలుగ మనలనాదరించుతావు ॥రావె (అని బాణునిగని)

దర్వు = కాండుస్వరం = త్రిశగతి.

బాణాసు బాణాసురేంద్రసలామ్ బాహుబలబలినుతసలాం శో
ణా ధీపా పురిజదనుజ వినుత చరిత॥బాణా॥ రజిత రజిత రజితభూష రజిత

ప్రథమాంకము

పర్వతరాజసుతేశ విజితసురవీరరమణ వినుతరాజదానవనాథ॥ బాణా॥

(అనివింజామరలుబాణునకు వేయుచు)

దరువు = శుద్ధసావేరిరాగం = రూపకతాళం.

మణిభూషా మునుపోషా ఘనఘోషా తనుభాసా మనవినిగైకొ
నుమిదెబాణాధిపాసలాం (అని వల్లుచున్నారు)

(పార్వతీశ్వరుకు ప్రవేశించుచున్నారు వారినింగని)

(బాణు = దరువు = శంకరాభరణం = ఆది.)

పురహరనాగభూషణా బుధజనగణపరితోషణా స్మరసంహారసర్వ
జ్ఞశివా గరళకంఠగజచర్మాంబరధర ॥పుర॥ గిరివరతనయమనోహరా మం
దర గిరిధరప్రియ చంద్రశేఖరా శంకర ॥పుర॥ నతజనపాపవిమోచనా
నగేశపాలలోచనాశరణు ॥పుర॥

ఈశ్వ—బాణాసురేంద్రా నీభక్తికిమెచ్చితి నీ యిచ్చవచ్చిన వరంబు
గోరుమిచ్చెదను.

బాణు—శంకరా! నీవు గిరిరాజకుమారి నావాకిట కావలి యుండ వల
యును.

ఈశ్వ—అలాగేయుండెదము.

బాణు—ఈశ్వరా! యీరేడు లోకంబులందు నన్నెదుర్కొని సంగరం
బొనర్చువారులేకగా సహస్ర కరంబులు కండూతిజెందిన యది
మాననుపాయం బెయ్యది కయ్యంబునకు నీవుదక్క నింకెవ్వం
డోపునం.

ఈశ్వ—ఓరీ! మూఢమానసా! నీకేతనంబెప్పుడు కారణంబుగ నే
లంబడునప్పుడు నాయంతవానిచే నీకరంబుల దురద వాయును.

(అనిపార్వతీశ్వరుడు వెళ్ళుచున్నాడు.)

(మంత్రింగని.)

బాణుడు = ద్విపద.

మంత్రిశేఖరవిను మనజేశరాజు
తంత్రముచక్కగా దనరుచున్నదియె

మంత్రి = ద్విపద.

దనుజేశశౌరిమీ తంత్రడినాకిటను
యనఘనీవాకిట మాధవు డుండ
రాజతంత్రంబులు రాజిల్లకున్న
రాజదానవరాజ రవికోటి తేజ

బాణు—నీవుజెప్పినయది నిక్కంబు నాకీర్తి యిపా ప్రజ్వరిల్లునటుల దిగ్గజమూర్ధంబు వెళ్ళినచ్చెపను మత్పుత్రికా మౌక్తికంబగు యగణ్య శృంగార లావణ్య యుషాకన్యకిపుడు పరిణయ ప్రాయంబు సమీపించినయది గాన తగినవరుండు లభించువరకుపో తుటీగ్వైకై నంజొరరాకుండునటు త్రిపురంబున దనుజాంగనల కావలియుంచుము పొమ్ము,

మంత్రి—ఆలాగే సేయువాడను.

(అని మంత్రి బాణుడు వెళ్లుచున్నారు.)

రంగము-మందిరము.]

(వృషాన్యపఠుండినయది)

(వుద్యానవనము, చిత్రరేఖప్రవేశించుచున్నది.]

చిత్రరేఖ (తనలో) అహా యేమి? యుద్యానవన శృంగారమువర్ణింపదరమా

దర్బు = బారున = త్రిశగతి.

ఘనమగుయీ వనముగనా మనమున మోదములకనుగద ॥ ఘన॥ మధుమాసము విగుశీతము మధుకర సునికగనినదము ॥ఘన॥ అందమా చందనా మందార పున్నాగ సుందరంబహాదుగి మొళంబగు ॥ఘన॥

వ. యీ మల్లెలు యీ మొల్లలు విన్నానెములను యీ సన్నజాజులు మనోహరంబగు యీ మనోరంజని సూనములు యీ యరవింద కురువింద మందారములుగల యీవనంబున నీవేళ సాయంసమయంబున విహరించుచామా శ్రీఘనుగారమ్మని నాకన్నమున్నజనుదెంచి తాని చల్లగాలికి నిద్రించుచున్నయది. యహా! యేమియీభోగము

(అని యుషాదాపునకుజని తనలో)

కం॥ అరయుగ వేసవిలోపల
నరవిందపుకొలనుదరుల యందున మేడల్
విరులుంగలతోటలుమది
కిరవగుపురుషుండుదొరకు టెంతటిపుణ్యాల్

వ. అయితే నేనీపుడు వర్ణించినదానియందు పురుషుండుదక్క తక్కినవన్నియు నీబెడకులభించియేయున్నవి యీవసంతసమయంబున పురుషుండు లేక నీ తలిరుబోణి యిట్లుపరుండినదేమో యెలచిజూచెదనుయు

పాకన్యా రామా యుషాకన్య పలుకవేమి ముద్దుల గుమ్మా రతనంపుబొమ్మా బిలచిన బిగువటమ్మా మాయలమారి బొమ్మా యేమిది యంతని ద్రించిన యింతగా బిలచిన మేలుకొనవరాదా.

(అని మరల ఉషను జూచి)

చిత్ర=దర్వు=కన్నడ రాగం=రూపకం.

పిలచినపలుకవేమే చెలినే ॥పిల॥ చలముజూపకే లలనే నిను ॥బిల॥
మోముపంచుకే లల ముద్దులాడి బాలనే నిను ॥బిల॥

(అనుచున్నంత యుష లులికిపడి లేచి చిత్రరేఖంజూచి)

వృషా—అయ్యో! యిపుడీసుమంతలో నెంతనిద్రబోయి మేల్కాంచితినే సుందరీ!

చిత్రరేఖ తే. గీ. సుదతి నిద్దురలో నొక్క సొగసుకాని
గా గిటను జేర్చి ముద్దిడి గారవించి
నట్టి వానినిగానక నిట్టుబయలు
వెతకుచున్నట్టి నీభావ విధముదోచె.

వృషా—(ముక్కుమీద వ్రేలిడి) ఔరా! నాభావంబు నీకెట్లు దెలసెనమ్మ నీటిలో నడుగుల నైన లెక్కించు మహాత్మ్యంబు నీయందు గలదని నిశ్చయంబుగా తేటబడుచున్నయదిగదే మదమరాళగమని.

చిత్ర—గమనించు విషయంబునందు నా కేలాటిమర్మంబయిన సులభోపాయంబుగదా! నీవు చెప్పునదియేమి కలకంఠికంఠీ!

ఉషా=దర్వు=శంకరాభరణం=రూపక.

కలగంటినే చెలియా కామకోటిసుందరూడు వచ్చెన॥కల॥ అందమొం
తనినే నందుభాసుని చందురు మోముచందమువాడు యెందుగానని॥కల॥

చిత్ర—వ. ఉషా! అంతసుందరుడా! ఏమి యీతలచిత్రము తప్పాయె
ఏమి.

ఉషా=దర్వు=మోహన=రూపక.

చెలియేమనిదెలుపుదునే కలలోపలగలిగినకథ ॥చెలి॥ యిలగల
చెలనాగలలోపలపరువుమదోలగిమాన భంగంబగుసంగతియదు ॥చెలి॥
అమ్మన్మథుగ్రో లుడునని నే ననుమానముమానినితో గమ్మత్తుగ జెలుపద
గిన దైవమాయమరీచికలు ॥చెలి॥

చిత్ర—తే.గీ. జెల్పకుండిన కార్యంబు దీరదిట్లు
మగువ సభయెడ మర్మంబు మాని చెల్పు.
ఉషా— చిత్తరువు మేడలో పూలమెత్తపైని
నిదుర జెందగ రాతిరి నేనుయొక్క—

దర్వు = శంకరాభరణం = రూపక

కలగంటినే సఖియా కామకోటిసుందరుడువచ్చె ॥కల॥ అంద
మొత్తని నేనందుమానిని చంద్రుని మోము చందమువాడు యొందు
గానని ॥కల॥

చిత్ర—అంతిచక్కనివాడా చక్కెర్లయాహా.

ఉషా—అంతచక్కనివాడా యెంతచక్కని వాడని చెల్పుదును.

కం॥ అద్దములవంటిచెక్కులు
దిద్దినకైటబొమలు బాహాదీర్ఘంబులు మేల్
పెద్దకనుదామరులుబహు
కొద్దినడుమువానిచూపు కోసరునకైతగున్.

వ. సభయా మోహనాంగుని ముఖారవింద సుందరంబెం దైనంగ
లజే యిందుముఖిలోకమందు కందర్ప సంక్రందన వసంతులు రూపంబు

లన మాటమోశాని చూచియుండరు గదా సుదతీ యదియట్లుండనిమ్మా యారా! యాధీరుని గాంభీర్యమేమొ తేమా యావిలాసవరుని మందహాసం బెన్న పున్నమచందురుండయిన కిన్నుండగు బోటియూవల్లెవాలె కోటి వరహాలు జేసునుగదే బిసరుహాక్షీ నీసాక్షి యాభాసురాంగుని హాసు డౌ భూమీశులకయినం గలుగునే మానినీ వానిని వాణీనాధుండు జాణతనంబున జేసేగా బోలు చాలా విరళంబయిన యురంబు వర్ణింపవ శమానటమ్మా ముద్దుగుమ్మ.

చిత్ర—ముద్దులాడి నీముచ్చట యచ్చెరువగుచున్నది నీకలనువచ్చిన వాడూరక విడచెనా నీపక్కజేరేమయిన జేసెనా?

వుషా—యేమి! యెందుకు? జేయలేదు

ఉ॥ పక్కకుడాసి మేల్మునుగు బంగరుశాలువదీసిముద్దుగా
వుక్కిటపీడ్యమిచ్చి నను పొందగరమ్మని మెచ్చి జన్నులన్
జెక్కులుముద్దుబెట్టి నును జెల్వగ వేసలిబట్టి బల్మిగా
చక్కనిసామి నన్నధర సారమునిమ్మని మాయమాయనే.

మగువా వాడు రాతిరి నన్నెంతవగ జేసె నమ్మా

చిత్ర = దర్వు = తోడిరాగం = చాపు.

వగలాడి యేటిమాటలే ॥వగ॥ జగం బున నె వ్వరుని న్నేనుబల్కనగా వగు చిగురుబోణి యుపడ్డోనీ చెలిమి జేసెననుట ॥వగ॥ కలఁలో వల దీ యిలలో పలశే దపగా వినవా తిలకింపక కులికింపక పలుకింపక వలపింపక ॥వగ॥

ఉషా—వగలుగాపుసుఖీ! యింకాకొన్ని జేసెను.

చిత్ర—యేమిటియావి

ఉషా—కం॥ సుందరనికునిని వెన్నరు
లందముగాదువిజడను యమరించినయా
సుందరపురుషుడు నాకున్
పొందిన దేమనిదలంతు పూర్ణేందుముఖీ

చిత్ర—తే.గీ॥ యిందుముఖివాడు నీకెట్లు యింక నేటుల
పొందెనో దెల్పవమ్మయో పువ్వుబోణి
కలువరింపుచునున్నావు కింబుకంఠి
చీరసవరించుకొమ్మయో సరోజాక్షి.

వుషా—ఉ॥ చీరెనసల్పికంచుకము శీఘ్రముగాడిసినసంకుజేసిన
స్నీరమునుజూసి చందనము నీల్యాక బూసిబిరానవద్దముగా
జేరగడీసినాసొగసు చేరలకన్నులజూంగి మెచ్చి తా
కోరికదెల్పిడాసిసను గూడిననాకుసిజూచుచున్నదో

చిత్ర = దర్వు = హరికాంభోజి = ఆది.

సామినిజూచుచున్నదోయని సఖులువారుదలచెదవునా॥సామి॥
కామిని మోహిని సోకినదా భావమాయినీ భూతిధరించుము ॥సా॥

ఉషా—నాకు కామినిగాదు మోహినిగాదు యామోహనాంగుని యిం
పునిలింపుల కయిన నెన్నదరముగాదు గాన వానిప్రేమయే బెన
గొను చున్నయది.

తే.గీ॥ వానిహస్తము చనులపై నానినంత
మాత్రమున జల్లనయ్యె నామగువ కామ
శాస్త్రపండితవర్యుడా జాతి నెరిగి
చిత్రబంధములను బట్టి జెరచినాడు.
మోహమును గలుగ జేసెను మోహనాంగి

ఉషా = దర్వు = బేహాగ్ = ఆది

మోహా మెటులసహింతునె సఖియా రోయీ ॥మోహా॥ ఆహా స్వామినన్ నాలింగనము జేసిననియా ॥మోహా॥ విడెమొసంగుచురుచి విధమదుగుచు కీల్ జడకుమల్లెపూ సరులుజుట్టినయీ ॥మోహా॥ అబ్బురముగునా గబ్బిగుబ్బలపై గుబ్బగముద్దిడిన నబ్బు జేసినయీ॥ మోహా॥

చిత్ర— ఆహ! వాడంత మోహాము గల్పించెనా పువ్వుబోణి!

ఉషా— అవును.

సీ॥ పూబోణియనిమల్లె పూసరంబులనునా
చుట్టు వేసలి చుట్టు జుట్టినాడు
కర్పూరగంధిదే కర్పూరవిడెమని
యొసరనాకదికొంత యొసగినాడు.
మోహానాంగియటంచు మోహనరాగంబు
పాటనావినోదముగ బాడినాడు
యంగనయంచుగాఢా లింగనమొనర్చి
ముచ్చటగా ముద్దులిచ్చినాడు
తే. గీ॥ వసనలాడుచునా కోటి సరసమాడి
లాలనముజేసినట్టి రతి కేళిసల్పె.
మరులుగల్పించినవ్వించి మదిగవించి
కులుకులాడియటంచునన్ గులుకజేసె.

చిత్ర = దర్వు = కమాస్ = ఆది.

పలుకగ జేసెనా బలుకుచుండాసెనా కలగోపలవినుకొంగలించా నా ॥కులు॥ పడతీరన్మొననా పాటలుబాడెనా జడవేసియు పూలసరులను జుట్టెనా॥ కులు॥

వ. కలలోఁ గులికింప వాంఛించె బాలాపురుషుడా! టక్కరీ!

ఉషా — టక్కరి మాటలుగావు చక్కెరబొమ్మ నామనస్సా చక్కనివా
ని తలలోఁ జక్కఁటాఁ జేసి చక్కెరవిల్తుఁడు చెఱకువిల్లెక్కిడి మ
క్కలరాయుని తోడుగొని చిక్కి దేఱ నెక్కి గోపాయత్త చిత్తం
బున నత్తామరసనారసంబులు నాగు తత్పుజనులపయి చిత్తినా
న గురియ జేయుచున్న వాఁడే లాగుతాళగలను. బాలామణీ!

చంద్రోదయవర్ణన, ఉషా=చంద్రోదయము.

చ. జలరుహబాంధవుండురుచి జాలములన్నియుదక్కఁగొంకె నా
కలువల కీర్తిపూర్వదిశ గాంచినఁ గొంగలు శోభిలంగ నగా
నలువల విందీకీనాఁడికి సాయము జేయుచు కాముకీజనుల్
సొలపోవఁ బాఱ్కుచుండ సరి పూర్ణముగా తెలువెక్కి వచ్చెనే

దర్బా = బంగాళ = ఆట

తాళజాలఁ గోలసుసుమ తామసించెనే పూలశరము లేసినన్ను గోం
జేసెనే ॥తాళ॥ పట్టురవి కెంపట్టులుగా జాసుగు కట్టుంగొట్టెనే నల్లనాటగా
దా కోకిల పిట్టగూసెనే ॥తాళ॥ కమ్మతెమ్మెరవీచె చంద్రిక నిశలుగాసెనే
కొమ్మరాజహంసంబులెంతో కూయసాగెనే ॥తాళ॥ కొదమతుమ్మెద
రొదలకు మది బెదరసాగగా మదనతీవసంతుడెంతో మహిమజూపెగా
॥తాళ॥

సీ॥ అంబుజాక్షియటంచు నాత్మ నెన్నడుగదా
పోకిబాల్ చురుకులు జూపుగాని
పల్లవపాణియం చుల్లసింపదుగదా
సడవాననలగుప్పి పడయుగాని
కీరవాణియటంచు కృపదలంపదుగదా
విరియమ్ములురమున వేయుగాని

కువలయాక్షి యటంచు గూర్మిఁ జూపుముగదా
కేమోడ వేడిగా గాయుగాని

తే. గీ॥ మలయపవనుండు చైత్రుండు మరుఁడు విధుఁడు
వరవిహంగ తతుల కూఁతలు వారి కేమి
చేటువచ్చెను నాకుండ జాగినాను
నీవయేమనుదయఁ జూడు నీరజాక్షి।

చిత్ర—నీలవేణి యీలాగు భయపడకుము కోకిలమూకలకు కాకంబుల వైరంబుగలదు మదనాంగ భంగంబులకు మందగమన ఘారంబుగలదు రోలంబకదంబకమునకు సంపంగిసుమమువై షమ్యంబుగలదు. మలయమారుతంబునకు సర్పంబుల యాహారంబుగా నైజానుననుసు కంపంబుగలదు చైత్రునకు శిశిరుతుసంరాధరాంబుగలదు పూలవిల్తునకుచాలా ఫాలలోచనుని భయంబుగలదు చంద్రునకు రాహువు విరోధంబుగలదు గాన నీపిటయాన్నిటికి ఝడియవలసిన యవసరంబు లేదు. గాని మొన్న నిన్నటి దాన వెన్ని నేర్చితివాయని యాశ్చర్యమగుచున్నయది.

ఉషా—యదిఆశ్చర్యంబగుట నిశ్చయంబే! సందేహంబుయేమి నా ప్రియునిందెమ్మా.

చిత్ర—సీ॥ ప్రియుని దెచ్చిననాకు ప్రేమచేనీవేమి
యిచ్చెదనమ్మరో యిందువదన

ఉషా—ధనముగోరినయంత మణిహారములుగోల్ల
నిచ్చెదనోయమ్మ నిశ్చయముగ

చిత్ర—ముగుదరోనీముక్కు ముత్యాలపోగు నా
కొసగినదెత్తునీ రసికవరుని

ఉషా—వరుని దెచ్చిననాకు వరుదటముత్యాల
పోగునిచ్చెదవేగ పోయితెమ్మ

చిత్ర—వోయి దెచ్చెద రాజుల ఛాయపటము
ఉషా—పటముజూచిన చెలువుని జాతి యతని
చిత్ర—తెలిపినంత నే దెత్తునీ చెలువునిటకు
ఉషా—నిటకు దెచ్చిన నీవె నా యిష్టసఖివి.

ఉషా—సఖీ! నాకలలో వచ్చిన సుందరుని యువ్విశ్వంభరాతలంబునం గల సుందరపురుషులలో నెట్లురూపంబు గ్రహించి దెచ్చెదవో యిదియే నీచమత్కారము.

చిత్ర—తే॥ చర్మమర్మపుకర్మల నిర్మితమున
ప్రతిమలనులిఖియించెడి పనులయందు
నష్టసిద్ధులనణిమాదు లందునాకు
నెక్కువయినపరిశ్రమం బిందువదన.

న. రమణి యేరాజవరుని సౌందర్యంబెట్లున్నదో నట్టిపటంబున రూపంబు వ్రాయు సామర్థ్యంబు నాకుంగలదు తంత్రమంత్ర యంత్రౌషధ తీర్థప్రసాదదోషంబుచే నెవ్వనినైన నిమిషమాత్రంబున దోడ్కొని వచ్చు చమత్కారంబు నుంగలదు. యిదే దెచ్చెద గమ్ముంగొనుము.

(అని చిత్రరేఖ వెళ్లుచున్నది.)

ఉషా—అయ్యయ్యో మదనా నీకింత మదమా నాయెదను పదును గల కుసుమ శరంబు లేయ న్యాయమా పాపకారీ నీకే మపకారంబు జేసితి కరకంఠుని కంటి మంటచే భస్మంబుగాక మరల బ్రతికిన యది మదవతులను వెతలబెట్టుటకా మారా విరహిజనమారక వనీకుఠార కటకటా కమలాక్షి నివ్వసి మేనల్లునకు దోడయి వేడిమిగా చేడెలపయి రేయెండగాయ మాకునీకేమి వయిరంబు దల్లనాడు గురుబల్మిగమున దోషంబున నాశనంబు గాకున్న

టయు దక్షయాగంబున వీరభద్రునిచే దన్నులుతిని దప్పించుకొను
టయు నాపయి నీశూరత్వము జూపుట కా చంద్రా దుర్గుణ సాం
ద్రా మంద మందంబుగా చందన మందార పున్నాగ భూరు
హంబుల పయిగా వీచెదవేల మలయ పవనా హీనజననా కో
కిలా నీకును నాపయినింత కాక యేల నీకూకూరవంబులకు కాకం
బులు కాల మోదవాయనా పికమా పాంథజన కఠోరమా తు
మ్మెదా నీకేమి దిమ్మా ఝుంఝుంమ్మని ఝూంకారంబుజేసి న
ను గాసినొందించెదవు నీకేమిద్రోహంబు జేసితి రోలంబా! కాము
క జనవికటంబా మరాళమా! సరోవరంబుల నుండి తామరతూం
డ్లు దినిమదంబెక్కి మహాధ్వనులు జేసెదవు హంసా పాంథజన
హింసా భీ మీ ముఖంబు జూడరాదు.

(అని లోపలికి వెళ్లుచున్నది.)

(చిత్రరేఖ పటములు దీసుకవచ్చి చాలుగా నిలుపుచున్నది.)

చిత్ర—వోరుషా సుందరీ రమ్ము

(ఉషా ప్రవేశించి)

ఉషా—సఖి పటంబులు దెచ్చితివా

చిత్ర—దెచ్చితిని యీచిత్రప్రతిమలం జూడుము.

ఉషా—వీరేదేశస్థులు.

చిత్ర = తోహర.

నేపాళ కొంకణ కుంకణ బర్బర మరాట కర్నాట
చోళ పుళింద కళింగ వంగ బంగాళ బోటలాట
కేరళ కోసల బాహ్లిక ఘూర్జర కేకయ సౌరాష్ట్ర
గౌర కుకుర కరహాట మిథిల కాశ్మీర మహారాష్ట్ర

వ. ఇత్యాది.

దర్వు = నవరోజు = త్రిశగతి.

సకలదేశరాజాలే జలజనయనజాడవే నిఖిలరాజసుతలే నీదుసాటిదెల్పవే॥సక॥

ఉషా = దర్వు.

చిత్రరేఖపటములు విచిత్రమయినప్రతిమలు గోత్రనామవివరము లుగోచరముగ దెల్పుము॥చిత్ర॥

చిత్ర=దర్వు.

ఘనులుధారుణీవరుల్ గనుగొనుమహాసుందరుల్ వినుము వీరివివరము చెప్పెదను మహాశూరులు॥సక॥

ఉషా—సఖియోయీచిత్రరేఖనా విశారదత్వంబు నీకేదగును.

చిత్ర—నీచే మెప్పునడసినగదా

ఉషా—సందేహమేల

ఉషా = దర్వు = ఖమాస = ఆది.

ఓసోనుసఖియా నీయాలిఖితంబవా విన్నగదర మేలహా నాతరమా యొంగనమిగనా బహుచిత్రపటంబుల్ ॥ఓసో॥ శానాశానా యీలా వన్నెలు నానావిన్నదు జాణావా ॥నాను॥

సంవాదం = చిత్ర = ఉత్పలమాల.

ఓలిసిజాండుమారిపుళ నీశ్వరుడౌబ్బనాదశ్వసందనుం

ఉషా—దీనకుగాడువాడు మ కింపానరించినసన్మనోహరం

చిత్ర—ఈతనిజూడుమా కురువల యేత్రుణాభీష్మక రాజనందనుం

ఉషా—ఈతడుగాడు నాకనుల కింపొనరించిన మేలుజాణ తా

చిత్ర—ఈతనిజూడుమా వర రమేశుని శత్రుడు మేటి పౌండ్రకుం

ఉషా—ఈతడుగాడు నాసొగసు నెల్లనుమెచ్చిన సుందరాననుం

చిత్ర—ఈతనిజూడుమా విహగకేతునిభక్తుడు భూమిపౌత్రుడు

ఉషా—నీతడుగాడు నాకళల నెల్లనెరింగిన భర్తసుందరీ॥

చిత్ర—యీ సుందరునింజూచితివా?

ఉషా—వీరెవరు

చిత్ర—క॥ అసమానవిక్రముడున
ద్రసికుడు కర్ణుండు వీడు రాజీవాక్షీ

ఉషా— అసిబూని నెమ్మనంబున
కసిమసగిన కర్ణుజూడ గాడీతండుర్ణ

సంవాదం= తేటగీత

చిత్ర—దార్తరాష్ట్రులజూడుము తలిరుబోణి

ఉషా—వీరిలో నెవ్వడునుగాడు విభుడు నాకు

చిత్ర—పాండవేయులుజూడుము పద్మగంధి

ఉషా—వీరిలో నెవ్వడునుగాడు విభుడునాకు॥

చిత్ర = దర్వు = నవరోజు = ఆది.

యితనిజూడుమా సుకుమారి రతనాలు జెక్కినహాలధారి యతులిత రిపుజనవైరి పేరితనికిబలరామసూరి సుందరి ॥యీత॥

ఉషా = దరువు

చిత్రరేఖయితఁడుగాఁడు నను చిత్రము జేసినవాఁడు బహుసత్రవిశా
లుఁడు వాఁడు సుఖసూత్రము దెలిసినవాఁడు సఖి ॥చి॥

చిత్ర = దరువు

ధరనమ్మన బ్రోల శౌరి యాలరిగను బాణుకుమారి వరవెంకటసం
న్నరుఁడు మునివరజనవతనుందరుఁ కృష్ణుఁడితఁడే॥

ఉషా — కం॥ అతని పోలిక నెన్నఁగ
సీతనియందునను గాంచె మే గృహియు నెక్
యాతండే మోహగాఁడిక
జూతము యానలను పటము జూపుము సఖియా॥

చిత్ర — యేమిటి జూపేది! నే నందరి సుందరపురుషులను జూపినను యితఁడు
గాఁడతఁడు గాఁడు యని ముక్కెరు మటుము మూలతిరిపివటయుగా యు
న్న యది యాకలి రుచి యెరుంగదు నిద్రసుఖ మెరుంగదు వలపు సిగ్గె
రుంగదన్నటుల నా మనోహరుని జూపింపుము నా మోహనాంగు
ని జూపింపుమని వాపోవుట నీకు వేరుపనులు లేని దోషంబా మ
ద్రసోపేతంబుగా త్రికాలములయందు భుజింపుము గలిగిన విర
హ భార చిత్త్ర భమా యికరేఁ పటములు మాత్ర మెగలవు
పస్పు స్తాయి చేసుకొని నిదానించి జూడుము.

ఉషా — అయ్యో యాకలకంఠికంఠి నాకనులపచ్చిన ముద్దుల చెలువుని నే
నెరుంగనా వారి మోహ నాకారం జేరికయుసం గలుగు నా జలజపా
ణి నీవు జూపించినంత వరకీ పటంబులలో నెవ్వరును గారు వెలుక
ష్ప్రాణసంకటము పిల్లికి చెలగాటము యున్నట్లు నా విరహవేదనాభ
రంబు నీకు పరిహాసం బెట్లయిన నా స్వామిని జూపు భారంబు నీదియే.

చిత్ర — మరియీపటము చూడుము.

ఉషా — వీరెవరు.

చిత్ర — కం॥ వరసుందరుఁడు దశరథసు
తురహాంతరుఁడో కుమారుఁడు మఖప్రతిపాలన్
స్ఫురదరాతి క్రూరగమనుల
మరునింగను మెరుగుబోఁడి మాధురి రవేఁడి.

ఉషా — తే. గీ. మఱునిగంటిని గాని తామోదగునన
స్వప్నమందున వచ్చిన వగునలాడె
వలనినన్నవమోవృద్ధుఁడుగఁ జేసి
యితఁడు నాప్రాణవిభుఁడుగాఁ డిందువదన.

చిత్ర — కం॥ యితఁడతనూనిసుతుఁడతులిత
శతపత్రేక్షణుఁడు పూర్ణచంద్రాననుఁ డు
ప్రతిసుందరుఁడనిరుద్ధుఁడు
మతిమంతుఁడు శౌరి మనుమఁడుగనుమా.

(అనినగని)

ఉషా — అహా! యితఁడేనమ్మా యీపటంబీలా మోహనాంగుఁడు

(అనిపటంబుగొనిచూడుగొని.)

దర్వు = శంకరాభరణం = ఆది.

ఆహా యితఁడేను నా మోహనసాంగ బహుసుందరుఁడమ్మా బాలహా సగమ ॥అహా॥ సరసిజేక్షణకను నయిగలు జేయుచు సరసకుదీసినను. సర సమాశినఘను ॥అహా॥

వ. అహో యీపటంబునంగలరూపం బేమధ్దులమూటగట్టుచున్న యట్టి యులనివచో మాధుర్యంబెట్లు యుండునో సఖి యీచక్కని సాదియొ ఘు

స్వప్నంబునవచ్చి నను మెచ్చి కన్నిచ్చి కౌగలించినయది. నా మేనత్త కుమారు
డను డాసినయది యీ మోహనాంగుడనా మనోహారిణిజంబు నీరు తాల్చిన
యది యెవాని న్నెకాంక్ష కలిగి యీ చెలువునికనుగవలతీరు కొందాతురె కొను
మించియున్నవిగదమ్మా ముద్దుగుమ్మా ఈ భాసురాంగుని విలాసంబుల
గాంచుటకును వర్ణనములు గూర్చి యీ సువర్ణ చేలునితోటుంబుపటంబు
న లిఖయించి దెచ్చుటకును వేయిశిరంబులుగల శేషునికయిన వర్ణింపవ
శంబా లేలిరుబోణి నీ వెంత పరోపకారిణివి.

తే. గీ॥ పరులకుపకారమొనరించు భామినులకు
పుణ్యమెంతని వర్ణించి పొగడవచ్చు
మదనునందను దెచ్చి నా మనమలరిచ్చి
మేలుజూపుమయీ వేళ బాలసఖియా.

చిత్ర—వ. బాలసఖి నాయని బహుశ్లాఘనీయముగా పలుకుకొన్నను వ
చ్చినకష్టమనుభవించి తీరవలయును నొప్పుకొన్నపని జేసియే తీరవల
యును. నేనున్నందాకు నీపనులు జేయుటకే నష్టవిధ మూతికాభావజ్ఞరాల
నై యుదృశ్యమానవశీకరణ మూకపఠణ యూకాశగమన మొదలగుమ
ర్మవిద్యలు నెరింగి నీవన్ను కానిని దేమున్న నాసామర్థ్యంబేమిటి సరసిజ న
యన.

ఉషా—అంతదాసినని మెగదా నిను ప్రార్థించుట నిజంబుగా నాసామిని
దెచ్చెదవా

చిత్ర = దర్పు = శృంగరాభరణం = ఆది.

భామారో నీ సామినిదెచ్చెదని చే కామిని మణినీ నా ప్రేమడిర్చెద
సామర్థ్యముగనుమా, భామా! పలుమరునీవిటు పలుపగనేల నీ చెలు
వునిపడకేగి నిజంబుగను సామినిదెచ్చెదనిదే! భామా!

నేనచ్చువచ్చుటకి బాగా శృంగారించుకొనుము నీవిలాసవరుని యీడా పదినిముషంబులలో నాయింద్రజాల మహేంద్రజాల టక్కుటమార మాయలవలన దోడి తెచ్చెద నింతలో రవ్వంతయిన సావకాశంబు నేయక పడకటిల్లలంకరించి పరిమళద్రవ్యాదులతో సురతసుఖంబునకు వలయు వస్తువులుజేర్చి సుమతల్పంబు శృంగారించి నీవుసకలాభరణ భూషితురాలవయి తలుపోర జేసి తయారుగాయుండుము.

ఉషా—అలాగే చేయుదానను జనుముసఖీ.

(అనిపని చిత్రరేఖ వెళ్లుచున్నయది.)

ఉషా—నేనుశృంగారించుకొని వచ్చెదను.

(అని వెళ్లుచున్నది)

గద్య

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
నేందిందిరాయమాన మానసుండును కమ్మవంశ
పయః పారావార రాకా సుధాకర నాగినేని
శ్రీకృష్ణసహోదరీతనూభవుండునగు వెంకట
కవీంద్రప్రణీతంబయిన శృంగార
ఉషాకళ్యాణ నాటకమందలి
ప్రథమాంకము
సంపూర్ణము.

శృంగార ఉషాకళ్యాణ నాటకము.

ద్వితీయాంకము.

రంగము - మహలు.

(చిత్రరేఖ యనిరుద్ధుని యెత్తుకొని)

ప్రవేశించి సుమతల్పమున నతని పరుండబెట్టుచున్నది

యింతలో చిత్రరేఖనడిగని వుషాకన్య మహాశృంగారముతో

ప్రవేశించుచున్నది. (చిత్రరేఖ హస్తమునుబట్టుకొని)

వుషా—అహా! యేమి పోయిన పనిఅయినదా!

చిత్ర—కాకుండిన నీవూరకుందువా యదె నిద్రించుచున్నవాడు ఒల్లగా దొంగిలిజూడుము.

(అనిన తొంగిజూచి)

వుషా—తే.గీ. నీదుసాంగత్యమునగదా నాథుడబ్బె
నీదుసత్కృపచేగదా మోదమమరె
నీదుమది ప్రేమచేగదా నేడు సుఖము
గలిగె నీవుణ్యమెంతని దలుపగలను.

చిత్ర—నాపుణ్య మెట్లున్నను నీకోరిన పనులన్నియు దీర్చుకొమ్ము నీవే
రుని మోసి నాపని జేజారైనది నీకొసంగు యినామేమాత్ర మో
చాలా కష్టముమాత్రము జేసితి నీయాశదీరినను నాయాశదీరుట
వ్యర్థంబుగదా యయినను యీవికి భయపడకుము. యిచ్చి
నదే పదివేలు ప్రొద్దాయె పోయివచ్చెద నీవచ్చవిల్తుని పట్టికొ
నీముచ్చటదీర ముద్దులాడి సకలసుఖంబు లనుభవించుటయే
మాకోరిక దర్వాజాతల్పు బిగించుము యతడు బెట్టుజేసినను
లాలించెదవుగాని బెట్టుసేయబోకుము సుమా వెళ్లివచ్చెదను.

వృషా—చెలి నీపుణ్యఫలంబు వర్ణింప నేరికైన వశంబా నాకు జేసినమే
లెన్నటికైనను మరవువచ్చునదియా యిట్టి పరోపకారభావంబు
నీకుందక్క నన్యులకుంగలదా! చెలువుండు మేల్గొనుచున్నవా
డులున్నది తిన్నగ వెళ్లి వెలుపలనుండుము.

(అనిన విని చిత్రరేఖ వెళ్లుచున్నది.)

అనిరుద్ధుడు లేచి కన్నులునలచుకొని చూచి తనలో

అనిరు—అహా! యేమియీవింత నా కాంతామణి లేదే! యిది యెవరి
మందిరంబో యేమి యీశృంగారంబు యిది యేమైనా కలగా
యుండవచ్చునా కనులుచెదరినవో కొంచెము పరుండి మరల
లేచెదను. (అని పరుండినవాడు)

వృషాకన్య ఏగెబూని పాడుచున్నయది

(నిద్రబట్టక పాటాలకించుచు ననిరుద్ధుడు తలయూచుచున్నాడు)

ఉషా=దర్వు=ఆనంద భైరవిరాగము=ఆది.

మారకుమారా కోరినారా యేరా లేరా సారా ధీరా
మారుని బారికినను ద్రోయుటయిది మంచిదిగాదుర మమలెగనుముమది॥

మారా॥ జాలామిదేలా తాళజాల యేలా యిలా నిదదూలా మేలా చాలునింక వేగము సల్పుమునాతోభోగను ॥మారా॥

(అని పాడుచున్న యనిరుద్ధుండులేచినిలచి) (శనలో)

వ. అహా యేమిది తోల్కరి మెరుంగు తెరంగున వెలుంగుచున్న యది.

దర్వు=జంఝూటిరాగం=ఆది.

అహా యెవకీచాన యుత్తరుపూన వ్రాహ సేయనే సీయొయ్యారిజూ ॥అహా॥ గంధర్వస్త్రీ యో కమలజుజాయో సుందరమే నేజూడనిజూడ ॥అహా॥

సీ. కమలారిబింబమో విమలారవిందమో
నిగనిగమను చాలి నగుమొగంబొ
యిందీవరంబులో కందర్ప శరములో
మీనంబులో యలివేణికనులొ
చంద్రఖండంబులో జాబిల్లి పల్లలో
యొలనాగ ముద్దు చెక్కులపసందొ
చక్రవాకంబులో జంబీర ఫలములో
జాజిపూబంతులో చానచనులొ

నెన్నశక్యముగాని యీచిన్నదాని
యనయవము లెల్ల సృజియించి నవనిలోన
తన చమత్కారమెల్ల నీవనితయందు
పొందు పరచెనో యరవిందభవుడు

ఉ. కన్నులసొంపు నీవెఱుకు కల్వలచేవ లచంగవచ్చు నీ
జన్నులపట్టునీ మెఱుగు జక్కవబంగరు గుబ్బలొప్పె

తిన్నని పల్కు కోవెలకు దీటగు మధ్యమమానవమెన్న ళా
కున్నది. జూడ దీనికిపు డున్నది లేని దెరుంగ శక్యమే.

అని=దర్వు=చౌరువ=ఆది.

మోహ్మాలాడి వన్నెచిన్నె లెన్న దరముగా దిమ్మహిలో దీనిసాటి యు నేడజూడ లే॥చౌర॥ యీనారివయ్యారిసుకుమారి దీని నేరీతి వర్ణింతుమిదారి॥చౌర॥ ముంగురులు భృంగములతీరు గేరును మేని రంగుబంగారమురమ్యమొందునుగుల్కు॥ కోమ్మాజాజిపూలకొమ్మ మాద్దుగుమ్మా కుందనంపుబొమ్మ ॥చౌర॥

తే. గీ. జాళువాబొమ్మ సంపంగి పూలకొమ్మ
వారిరుహా నిభ పాణి జవాజిభరణి
కన్యకాళి శిరోమణి ఘనసువేణి
కిన్నెరాంగనలకు రాణి కీరవాణి.

వ. అహా! యేమి యీసుందరీమణి సౌందర్యము ప్రవాళతుల్యములగు పాదంబులును అచలంబులంబోలు పిరుదులును భద్రకుంభంబులంబోలు కుచంబులును అబ్జమువంటి వదనంబును చంద్రఖండములంబోలు చెక్కులును రాజీవంబులంబోలు కన్నులును విషధరంబునంబోలిన వేణియు కాంచనంబుతీరు శరీరంబును వర్ణింప నేరికైనను సులభంబుగాదయ్యె పగడంబు చిగురుటాకులును భూభూధరంబులను గజకుంభ సువర్ణములను చంద్రికమలములను చంద్రకర్పూర శకలములను వారిజ పిండంబులను మేఘపన్నగంబులను సంపంగి కనకంబులనుం గూర్చి వనజాసనుండు నిర్మించెగాబోలు. ఔరా! యన్నిటికన్న నెన్నదగు యీవిరిబోణి వీణాగానంబు శ్రవణానందంబయ్యె నియ్యది సరస్వతి నాళీకభవ నారద తుంబుర శార్ఙ్గ దత్తిళ కోహళ బృహస్పతి మతంగ శుక్ర గౌతమ గాలవ కాస్యప యాంజనేయ జైమిని యాదిశేషు

రావణ విజయులకైన నర్మిలవదరంగా నేనేడ యీచక్కెరబొమ్మ చేకొదనంబేడ యీవడకటింటి శృంగారంబును యీ పుష్పశయ్యయును యీజగన్మోహినినింగనుంగొనగోరకుండినను లభించునట్టి ఫలంబెట్టిదియో. గావలు అహా యీపుష్పశోభ నెంతటిదో నడిగి జూచెదను.

మత్తకోకిల:

భామ యెవ్వరిదానవే నను బాయనంచు మానంబునన్
కాముబారికి తాళలేను గానవేటికి జేసెదా

వృషా— న. నేను బాణపుత్రికను మీరు వినుటకై గానము జేయుచుంటిని.

అనిరు॥ మత్తకోకిల.

కోమలీ మమకోమలాంగిని కూడినిద్రను జెందగా
యీమహాత్మ్య మిదేమిటో నిపు డిచ్చటుండుట జెప్పవే

వృషా— వ॥ నాకలలో గాన్పించిన నిన్ను నీమగున సెయ్యనుండి చిత్రరేఖయను నాసఖవలన యిచ్చటకు దెప్పించి మోహించినదాననే గానాభినయంబుల నేర్పునదాన కొంచె మవధరింపుము.

అని— కానిమ్ము చూచెదను.

వృషా=దర్బ=కన్నడ=ఏకతాళం.

నమయము రా మోహనాము సైపను శౌర మమతయాహ్వానమను
మధుమాసమును సుమవికాసమును జూడగ పాడగ నాడగ వేడుక
॥సమ॥ పలుమరు భావజుడు పైకొనెరా తలపునసీదు చెలిమినే గోరితివ
లపగ్గలమాయెమ్మ త్రాణపావన మోహనసామిగ ॥ సమ ॥

అని=దర్వు=శంకరాభరణం=ఆది.

జిలిబిలిపాటలు వినినా తలపున మోదముల లెసగదనీ ||జిలి|| జలరుహ హాసశీలపదునీ యభినయభావరసముగనిని ||జిలి|| స్వరములదాటు చమగపనీటు దగుపుల బాటులనువర్ణింపను దరి సమవగసుందరి సీగళమో న్నగదురమో దగమొసుస్వరమో || జిలి ||

నీగానంబు శ్రవణానందంబయ్యె నిమ్మోడ నాతొయ్యాలినిం బాసి వచ్చితి పౌరజనవలయ.

వృషా—జనవలయము వనిత యుపవలదు నిన్ను గోరుకున్న నేమాత్రము నీతొయ్యాలిసగానాయెమి.

అని—నీ నెన్నెపుడును.

వృషా=దర్వు=బేహాగ్=మిశ్ర

సారాకారమారకుమారనిన్నే కోరినానురా శూర మురారిపా త్రాచారునేత్రా సుందరగాత్రహా ధీరవృషారతమాపగనాతోను భూషి ముకారమును దీగగబల్కుదువని ||కోరి||

దేవహారము=గానాయి

అనమాన పిగాసామనో హార స్మప్రకాశా ఘనా
రసజ్ఞానందమూర్తిమహా రమణీయప్రూర్తియహా

కలశోనవచ్చినకా గిలిగింతలను బెట్టి గులుకజేసినా చాలువుడవ విన్నిన్ను వలచిరప్పించితి వలపుల వాయము మాన్మథుసకేళిడాయనిన్ను ||కోరి||

వ. నన్ను నిబిగిగాంగిటం జేర్చవేని తులునతనంబున జలజబాణుం ప్రేమ ప్రాపుటమ్ములకోర్వనాదరమా

అనిరు=పంచచామరము.

హరీహరీ యనన్ హహా క్షుల్లాడ నీకు భావ్యమా
ధరాధరస్తనీ మనోజు తాపమంత భారమా.

ఉషా—అనరానిమాట లేమంటిని. విరహాంబున మనంబునం బుట్టు వ్యాకులంబుకన్న భారంబెట్టిది

అనిరు=పంచచామరము.

సరోజపాణి నేకపత్ని వ్రతుండ నెంచగా
పరాంగనాసుఖంబు నాకు పాటిగాదు సుందరీ.

ఉషా—యేకపత్నీవ్రతుండ వయినచో ద్విపత్నీవ్రతుండవుగమ్ము. పరాంగనయనుటేల స్వకీయాంగన ననుకొమ్ము.

అని— కం. పరకాంత సంగమంబును
మరచుట యుక్తంబటంచు మహానీతిజ్ఞుల్
స్థిరమతిచే నుడివిరి యది
మరచియు నను గూడమనుట మరియాదగునే

ఉషా—మరియాదగాదనుటకు నేనొకరి స్వాధీనములో నున్నదాననా గాను నే పరకాంత నెట్లగుదును కన్యనుగాన నినువరించితి నను గలసినదాన దోషంబులేదు. అని—యేలా లేదు.

ఉషా—కం. తానై వలచిన చెలువతో
మానియుభోగింపకున్న నొందును దోషం
బానీతి నీకు దెలియదె
యేనై వలచినను దోష మింతయుగలదే

వ. గాన నామనస్ఫూర్తిగ

అని—ఆ.వె. అతిశాసియన్య యంగనలను మది
ప్రేమ గోరువారు పిచ్చివారు
చేతిలోన వన్న చేజారవిడచియు
నాజ్యమునకు వెతకినట్లుగాదె.

వృషా—ఆగా యాలోచింపనేల వన్నాలుగా నేలుకొనరాదా నీ యధ
ర సుధారసంబొసంగి యీ మన్మథతాపంబు దీర్పలేవా

అని—నీయధరం బానుట యెంటుగదా?

వృషా—ఏమి నీ శిష్టాచారము.

కం. శ్రీనిధి కలుషంబగ్నికి
రతికీ నధరము పకు పుష్పరసమునకు మహా
మతిమంతు లెన్నరిక నీ
సతిగా రతి దేల్చు నన్ను సమ్మోదమునన్

అని— కం. సుమతులు జెప్పిన మాటలు
శ్రమములు గావనియు హీనకలుషము లనియున్
భ్రమ జెంద నాయముట వే
రమణిరో పరకాంత నంచరా దిజగతిన్

వృషా—తేటగీత. పంచపాది

జగతిలో పరకాంతల సరసజేరి
పురుషులిది కైలాసంబ పుణ్యమిదియె
సిదియె స్వర్గమనంగ నీ వెరుగవా? కో
యేడనున్నది రతికన్న నింద్రపదవి
కలుమషను జేరు తుమ్మెద కరణి రమ్మా

అని—నీవు రమ్మన్నను నామనంబు సమ్మతింపగాదాయెను.

వుషా—ఏకోరి రప్పించుకున్నయది నీవిట్లు సేయుదువనెనా

అని—నిన్నెవరు రప్పించుకొమ్మని చెప్పిరి

వుషా—నేనేమి పాపంబు జేసితిని

అని—నీవు పాపంబు జేసితివని యంటినా

వుషా—అనకున్న పున్నమచంద్రునింబోలు నీ మోమింటు త్రిప్పి నీ చెక్కుటద్దములపయి నొక్కముద్దియ్యుము.

(అని పయికిబోవ తొలగుచున్నాడు.)

వుషా—బెట్టుమాని ముద్దుబెట్టుమని వేడుకొన్న నన్నింత చులకనచేసి తొలగుట నీతలపిలానొచ్చెను. నీవట్లన్న నే తాళగలనా

అని—తే. గీ. తాళలేకను నీవెన్ని తంత్రములను
మంత్రములు జెల్పి నన్నింతొ మాయజేసి
చిన్నెవన్నెయు జూపి నిన్నుగలసి
నన్నెఱుంగుట లన్నియు నున్న లతివ:

వుషా—నున్నబుట్టుటకు నిన్నిన్ని దగునా నమ్మించి చెరచియుంటినా

అని—లేకున్నను.

దర్వు=హరికాంభోది=ఆది:

నమ్మరా చెన్నటికిమగువలను కమ్మని మోవిచ్చి కౌగిలించిన ॥ నమ్మ॥ కాంతల బాసలు గారడిమాయలు యింతుల మోహము లెండమావులు ॥నమ్మ॥ అతివలగుణమున్మ లతిపంచుతీక్ష్ణతినమ్మహ్రోల్ [illegible] వారసాక్షి ॥నమ్మ॥ అదింగాక

తే. గీ. కొమ్మవలపులు గుర్రపు కొమ్ములట్లు
కోటిమాటలు వడిగండ్ల మూటలట్లు
నాతిచూపులు క్రూర బాణంబులట్లు
యెట్లు మిము నమ్మవచ్చు నేపట్లనయిన

వృషా=దర్వా=నవరోజు=త్రిశ్ర

యింతనిర్దయుడ వని యెరుగనీదుజాడ పంతమేలరారనను బలిమిగవయవేరా ॥ యింత॥

అని = దర్వ.

బల్మిగవయ భామ నీ చెల్మిసేయ లేమా పల్మారిట్టులనకునీ బల్మిజూపరాకు ॥బల్మి॥

వృషా—వ. కటకటా నీవెంతకఠినుండవు భవదీయ పాదాంగుష్టంబులు మదీయ కనుదమ్ముల నద్దుకొని ప్రార్థించినను సుఖంబొసంగ వైతివి నావంటి పల్లవాధరుల సల్లాపంబొల్లననుట పల్లెటూరి గొల్లమూర్ఖంబుగా నున్నయది నిన్ననేల నిను గోరుకున్న నన్ను నిందించుకొనవలెను నీతో జేసిన ప్రసంగంబంతయు సముద్రములో గలపిన చక్కెరసామ్యంబుగా నిరర్థకంబయ్యె నీ చిత్తంబు రాతికిం దోడుపోయినయది యెంతయరసికుండవు మూర్ఖమానసా

తే. గీ. ఫణిని పూదండరీతిగ బట్టవచ్చు
శిఖరముల నైన పింఛిగా జేయవచ్చు
కఠినపురుషుల చిత్తంబు గరుగజేయ
నలవిగాదిక నీతోను బలుకుటేల

(అనియేగినట్లు తొలగి పెడముఖంబుగా నిలబడినయది)

పయ్యెద సవరించుకొనుచున్నది

అని—(తనలో) అయ్యయ్యో యేమియిది యీపయ్యెదం దొలగించిన తొయ్యలినిం జూడ జూడ నా కెట్యదియో దయ్యెను. ఛీ! వినవలసినయది యింతకుముందు యీ వయ్యారి నెయ్యము సమ్మతించని సాహసంబీ వికృత స్వభావయుక్తి దుముకుచున్నది. కే మేమియా చిత్రము. ఈమానిని ఱడసి ప్రేమలేక నాజనకుండేన న్నిట్లు ప్రోత్సాహపరచుచున్నట్లు దోచుచున్నయది. తండ్రియే దయమాలిన నేనకేమి సేయంగలవాఁడ. యింకొకరికి నా హృదయంబు జెదరనీయ దరంబా? ఔర

సీ. ఆకాశమున జారి యటుచరింపగవచ్చు
ప్రళయవాయువు నాపి జట్టవచ్చు
హవ్యవాహనుపైని నాట్యలాడగవచ్చు
జలచర పదములు దెలియవచ్చు
క్షితితలంబును తల్లక్రిందు సేయగవచ్చు
శేషాహి దవుడలు జీల్చవచ్చు
ఘన మహామేరువ గదలింపగావచ్చు
సర్వప్రపంచంబు జయపవచ్చు
గాని యెవ్వరైన జలిబిలి కలికినొంటి
గాను జూచిన మదినిల్పగలరె సాగ
రంబునను కొండదేలు విధంబు పైకి
మాట్లలెన్నైన బూటకమాడవచ్చు
(అన్ని యుపమానముఖంబు గని)

అని—ప్రియా! విలాసినీ పలుకవే నవ్యసువాసనలు ఘుమఘుమయించుచున్న నీ మోమిటు ద్రిప్పిజూడుము.

దరువు=బేహాగ్=రూపక.

అలివేణీ శుకవాణీ పలుకవేలనే చలము దేల నలుకమేల జలరుహపాణీ ॥అలి॥ గవాయి ॥ మోము నైనజూపుకొమ్మా ముద్దులగుమ్మా భామకోపమేలనాపై బంగరుబొమ్మా ॥ అలి ॥ యిదివరకెన్నడు నేనిలాటివెలతెరుంగనే మదిగాక్షి మోడిమానినన్ను సదయజూడవే ॥ అలి ॥

వ. నన్నేలాడి కన్ను లెత్తిజూడుము నేనెన్నడు పరస్త్రీగమన మెరుంగనివాడ. నగుట౦జేసి నీసంభాషణాసక్తిరస్య మెరుంగనైతి అయ్యారో నేనెంత వైరివాడను నీవు చెప్పినపుడే యొప్పుకొనిన నాకీతిప్పలు రావుగదా. యొప్పులకుప్పా యీతప్పుమన్నించు మిక నీవు చెప్పినట్లొప్పుకొనిపెద. నీపాదంబులుబట్టివేడెద (అని బట్టబోవ విదళించివేసినది)

(వుషా చేతులు బట్టుకొని)

అని—యివి చేతులుగావు పాదంబులనుకొమ్మా (అనవినియుషా చేయి విదళించివేయుచున్నది.

అని—యిక నీవు జెప్పినటుల నడచుకొనియెదను నీ పెన్నెరులచే నా ముఖాబ్జంబు గప్పి యొక ముద్దొసంగుము మోహనాంగి.

యుషా—ముద్దు నీసతియొసంగును పొమ్ము.

అనిరుద్ధుని=ఉత్సులమాల.

చక్కెరబొమ్మ నావలపు చందము దెల్సియు తెమ్మ గౌగిలిన్
గ్రక్కున నిమ్ము నామదిని, కాముము నిల్పగజాల. నీకు నే
మ్రొక్కెదరమ్మ నీసొగసు మోహము కల్పనజేసె నమ్మ నీ
పక్కను జేర్చరమ్మనను బట్టగనిమ్ము బిరాన గ్రమ్మవే

(అని బట్టఁబోయిన విదలించివేసి)

వృషా—నీసతిని బట్టుకొమ్మన్న

అని—నాసతివనినమ్మే బట్టనిచ్చితి

వృషా=దర్వు=కేదారిగౌళ=మిశ్రగతిచాపు.

చాలుచాలుపోపొమ్మిక నరసమేలనాతోనీకు ॥చాలు॥ చాలు మాలకనునను బల్కరించసిగ్గు లేద ॥చాలు॥ దోషమని బల్కితివి తోయజగంధులపొందు వేషమరమ్మని తమాషగబల్కెదవు ॥చాలు॥

అని—నిన్ను విడచిపోను

వృషా—ఈసారి యిటులాడిన బుద్ధిచెప్పించెదను యాడవారని జాలి యుదా యేమి యవలనుండుము.

అని—యింతీ నీకొంతలోపడినను యింత చులకనసేయతగునా మగువా నే పగవాడనా మారునిబారి కోర్వలేక నీమరుగుజేరితి కరుణింపుము సరోజపాణి

వృషా—పరాంగనలపొందు పాపంబని మరల నను బ్రతిమలాడ నీకు సిగ్గులేదా యాడవారికి మ్రొక్కుటీకు ఘనకీర్తిగదా యవలనుండుము.

అని=దర్వు=బేహాగ్=ఆది.

వేడుకలరగ గూడ వేనాతో మోడితగునమాటాడగరాదే ॥వేడు॥ చేడెరోనీమదిజూడదెలియరె నాడినపలుకులు మనసుననుంచకే ॥వేడు॥ మారుకేళిపరభామలగూడనని నోరుజారినే నుడివితిగాని నీరజాక్షునే నేరిచిబలికిన కారులుగావుసి గౌంగిటజేర్చవే ॥వేడు॥

ఉషా—నిన్ను కౌఁగిటను నీవన్నిలాఁగె జేర్చనుపొమ్ము

అని—వ. సుందరీ నీ సౌందర్యమహిమ్నకి నామనోంబుజంబునకు వెన్నగరిఁగి ఘృతంబయినది నన్ను కౌఁగిఁ దన్నులసటబెట్టక చేపట్టుము పురుషుల చిత్తంబు స్త్రీలందె మెత్తననిరి త్రిజూడకు నీహత్తుఁజేర్చిపో షించు భారంబు నీదియె యీ మోహ సాగరంబున మునిఁగియున్న నన్ను దరిజేర్చుము తలిరుబోఁడి వలలోఁ జిక్కిన పక్కిచందంబున నీచక్కదనంబునకు జిక్కితి నీపక్కఁజేర్చి మక్కువదీర్చుము చక్కరబోఁణి.

ఉషా—యీటక్కరి మాటలకేమి మగవారలనమ్మ వచ్చునా?

అని—యిమ్మాటకిక నమ్మకము నీవేపనిచేయుమన్నను జేసెద నీదాసుండనుగదా భాసురాంగి.

ఉషా—సీ. తమకమువేజక్కదనం దాక నీదాసుండ
నీబంటదేహంబు నీదిసమ్ము
సకలభాగ్యంబునీ స్వాధీనమనిజెప్పి
మానినితో మాయ మాటలాడి
యక్కరదీరవా శావలగన్నెత్తి
గాంచరుమదిలోన కఠినబూని
చిలచినపలుకరు ప్రియమొక్క చెలియుందు
నిలువరుచపలాత్మ లీలనుజార
పరులనమ్మగాదుమె వ్రాతకినయిన
జెరచిపోయెడువారలు స్త్రీలుగారు
కల్లభ్రమలకులోబడి యిల్లువాళ్లు
గుల్లసేయుటఫలమేమి కోమలాంగ.

అని—నమ్మినఫలము లేక పోవునా!

ఉషా—అబ్బబ్బా

ఉషా = దర్బు = బేగడ = చాపు.

మగవారలన నమ్మగరాదుగదమది ॥ పగలమాటలతియ్యదనము న వశము జేసుకొందురు పగనగవులుచిగినను పగగాని జగడమాడదరే న్నటికి ॥ మీమగజాతిని నమ్మగరాదుగదమీ ॥మగ॥ భాసురాంగ బాయనముచు జానతైన్నో జేతురు అసరసమైన వెంటనేబవలు కొసరించి పోదురుమీ ॥మగ॥

ఆ. వె. తానుగనివరించి తగుయు త్తగమ్ము వాశి
పరిణయంబుగాని పురుషవరుల
నంటరాదు కనుల నైనజూడగరాదు
మాటలేలబోమ్ము మారతనయ॥

అని—పరిణయంబుగాని పురుషులనంటరాదంటి వందురు పందేహమేల
నను గాంధర్వంబున గైకొనుట కాలస్యంబేల నాలస్యంబమృ
తంవిషంబను న్యాయంబుగలదు గాన కార్యంబుగానిమ్ము.

కవిరాజవిరాజితవృత్తం.

కమలదళాక్షిరో కాయజుబారికి కాయముగాసిలె తాళసుమీ
సమయమిదే సఖి చంద్రనిభానన సన్నుతిగైకొను దక్కసినా
సుమమపరాకిక జూడగ నేటికి సుందరివాన్నుప జేయమిమా
హాముగనుగొంటివె యంగజవింటివె యాంశుకశారిక లార్కటులా

వృషా—యాశుకపిక శారికార్కటుల కులికిపడితివా యేమిటి నీభామినింకే
రుము భయముదీర్చును

అని—దీర్చినాసివే యార్చినాసివే నీవెంకుకింత పంతమాడినావు నీమా

వి పానకంబిచ్చి ద్రాక్షాఫలరస సమంబగు నీప్రేమరసంబొసంగి నాతాపంబుదీర్పవన్న నాకెవరుదిక్కు రాజీవాక్షి రక్షించు భారంబు నీదియేగదా

వృషా—రక్షింపుమని యిపుడు పేక్షించుటకు నేకపత్నీవ్రతుండవుగదా

అని—ద్విపత్నీ వ్రతుండవు గమ్మని యింతకుముందు నీవన్నమాట యే గదా?

వృషా—అపుడు నామాటవింటివా యిపుడు నీమాట వినుటకు నీమతిన మ్మరాదు పోపొమ్మతనుసుతా.

అని—తే.గీ. అతివనీభావమునుగన నాడినట్టి
బలుకులెల్లనుమదినెంచ బాడియగునె
తెలిసొ తెలియకొ నేనాడితి తలిరుబోణి
యీవు కాఁపకున్న నాకెవరుదిక్కు.

వచనం. చక్కెరబొమ్మా నన్నిన్ని చిక్కులు బెట్టకుము నీదయగోరు కొని రసాలఫలంబునకు కీరంబాసించు కొన్నయట్లున్న వాడ నీవేమిజేసినాసరే నీకరుణకు పాత్రుండను పద్మనేత్రి.

(చిత్రరేఖ ప్రవేశించుచున్నది.)

అని = దరువు = దేవగాంధారి ఆది.

రాజీవనయనీ రమణీవినుమా ॥రాజీ॥ లలనామణినా దరమా ని నువిడచియుజన॥రా॥

చిత్ర—యేమిటియీగోల అహా మంచి మరియాదై పాపమింతగా బ్రతి మలాడుచుంటె ప్రతిసగావినవేమి.

వృషా— ఛీ యితని ముఖావిలోకనము చేయవచ్చునా నఖి నాకీవిష యమునందు జెప్పరాకుము.

చిత్ర = దర్వు = మోహననాగం = రూపకము.

కోపగించనాయమాటవే నినువలచిన చెలువుని మలుమరు ॥కోప॥ దాపుజేరినిన్నతండు దైన్యముగను వేడనీవు చీపొమ్మనదగునే చక్కగవ రూపము జూపగపయ్యెద లోపలదాపురముజేసి ॥కోప॥

అని—(చిత్రరేఖంగని) ద్విపద.

ఆలాగుదెల్పుము యంబుజనేత్రి
యేలాగునయినను యింతిననొప్పించి
నారంధిగడ తేర్చు నవ్యవాక్చతుర
సారతత్వజ్ఞ్యలా సంబుసీకమరు.

చిత్ర—(అనిరుద్ధునింగని) పంచచామరము.

సరేసరేయటుండవయ్య చాలునీసుసారసం
బునప్రలాపవాద మేల నూరకొండుకొంచెముం

(వృషాదిక్కునకుజూచి.) చిత్ర పంచచామరము.

సరోజపాణినిన్ను తండు సన్నుతింపగామదిక్
గిరాకిసేయమేలలేసు కీరవాణిజెప్పవే.

వృషా—భృవకోకిలవృత్తం.

రతిసుఖంబివమంచుసంమతి రాలనైమును వేడ్కివక్
యతివయ్యాయనిరుద్ధనాముడు యంతరంగములోపలక్

ప్రతిసగావిననొల్లక ఒహాలు ప్రజ్ఞలెల్లనుబల్కగా
యితనిపొందికనాకసహ్యము యేటిమాటలుచాలుపో

చిత్ర—యిదియేనా యింకాయేమయినాయన్నాడా

వుషా—దర్వు = హరికాంబోది = ఆది.

యిదిమరియాదానెమానిసి యీమారసందనూని కెన్నాగ॥నిది సదయుడనుచునేను సరసమాడ యేకసతీవ్రతుడననివిరసమాడ మృదువటె ఘనమసౌ మడవలి ॥యిది॥ చాలగనెవాని బ్రతిమాలితిగదె చలంబూని ననుగనమాగదె చాలునింకేలనే వినిపొం ॥దిది॥ అమ్మన బ్రోల్ శౌరి ముద్దుమున్నడని యూకుముడుపు లివ్వజేరగనీ వకర యమ్మ వక అమ్మనక పొమ్మనక ॥యిది॥

అని—యిట్లింటినిగా యుషాయబద్ధ శీలదెపిద్పవు.

వుషా—అబ్బ! యేమినిజస్తుడవు నిన్నెవరు బల్కరించిరి చీవాట్లువేసినా సిగ్గులేదా యేమినాదగ్గరకువచ్చెదవు యవలనుండుము.

అని—ఆవలనుండకుండిననేమి.

(అనిపయికిపోవతొలగి)

వుషా—బలెతమాషగాయున్నదే పయికివస్తావేమిటి ఆహా ననుముట్టరా కుసువిరా! చెడ్డవట్టు.

అని = దర్వు = అరభిరాగం = ఆది.

తరుణీమణిదయగనుమీ ॥తరు॥ మొరనాలకించి మోహాముదీర్పరమ్ము ॥తను॥ అగుడను పీయుధరామృతంబానగి కరువుదీర్చెడగంటి బోడునొ సరసిజముఖి పలుమారునాపయిని చలమునేయ మేరగాదు

విను॥ తెరు॥ కుటిలాలక కుటిలము నూదినన్ను గూడినని న్నెటికి మరుననని బటువగు నీ గబ్బిగుబ్బలనుచే బట్టి పట్టు బెట్టుకొందునిను ॥తెరు॥ బ్రతిమాలిన కరుణరాద నేనీ బంటువేతలు బెట్టలిగదు నాపయి కలనూడు సుతుడనక సు బిరాన చిగురాకు బాకు దూసివచ్చెనిటు ॥తెరు॥ సమయంబు మించె సభజాగిదేలనిక రఘురాము ప్రొద్దుగలదు కోల్లగూసెను తమావగసం ముద్దు బెట్టినను బిగు రమించుమి దేహిమాం శుముఖి పె ॥తెరు॥

చిత్ర—అనిరుద్ధుసుంగని) యీతెల్వి మొదటెక్కడికి పోయెను. నీవటుండుము.

(అనియుషానుచూచి)

చిత్ర—బాణుకుమారి బాగాజేస్తివి.

వుషా—అదియేమి.

చిత్ర—కలలోవచ్చిన వానిం చూచినగాని నాకన్నంబు సహించదంటివి నీవు జెప్పినటులొప్పుకొని జాయామణి సెయ్యనున్నవాని మాయజేసి తెచ్చితి నితని బాయ నీకు నాయమా గలగలమని గోలజేసెదవా గయ్యాళమారి మాయలాడి

యుషా—నేనేమి మాయజేసితి తానే పరకాంత సంటరాదని పాటపాడెనుగదా!

అని—సరసమున కట్లంటిని.

వుషా—అదియూ సరసము పరకాంత సంటరాదని పాటబాడితివి

చిత్ర—వుషా పాటపాడెనని నీమీద మోహమునుంచిన మోహనాంగుని మోసపరచి నట్టేట ముట్టుముంచినట్టు విడచిపెట్టదగునా కడగండ్లమారి.

వుషా—అన్ని కడగండ్లు యేతనేపడెను నేనేమంటిని.

(అనిరుద్ధ యుషను గాంచి)

అని=దరువు=బేహాగ=యేకతాళం.

నిను సేమనను నారికోరి ననువలచిన మేల్ వయూరి మనమున నా సేరమేరి మమతవదలవలదదీసారి ॥నిను॥ వనజలోచని మనవి గైకొని యుపంగుని కేళిని బెనంగుము కామినీమణి ॥ నిను ॥ సనకసనందనమునిజన ఘనవినతుడు గానరతుడు శౌరి గిరిధారి సుఘువైరి కంసారీ సాగర ధీరుండైప్రపంచమేలు వనరుహనాభుని సాక్షిగ నినువిడనాడను మదవతి ॥ నిను ॥

వృషా—నిన్నెవరుబిలచిరి. రావద్దన్న చూరుపట్టి వ్రేలాడెదవు పోపొమ్మా.

అని=దరువు=మోహన=ఆది.

నాపైనింతవాదమనమున కోపగించమేలా భామిని దాపుజేరి లేచయేమి దయరాదానీమేనుపొందినకందున ॥ నాపై ॥

వృషా దరువు.

కందూనసగాదా యింతకు ముందునాతోవాద మాడిన్న చెందుకింతవిట్టిపాటు పొందరమ్మనిన దిట్టుతుముట్టుకు ॥ కందు ॥

చిత్రరేఖ (వృషానుగని) రుక్మవతీవృత్తము.

సారసగంధీ నన్నుతిగైకొం మోహవికాస్త్రం దీప్తము దెల్పన్
యీరసమెల్లన్ నెంచక వేగన్ కోరికదీరన్ గూడుమిబాగన్

వృషా—నేదెల్పెదవినుము.

కమలవిలసితవృత్తం.

సరసుడనుచు విని సరగున నేమగా
సరసను బిలచిన చలమును జూపగా
యరసికు డితనితో నలరుట లెల్లగా
విరసను పసరము విహితము దోసగా

చిత్ర—యేమో తమాష కట్లు గాన్పించుచాగాభోలు

వృషా—పురుషులకే యింతబిగువున్న స్త్రీల కెంతబిగువుండవలెను

చిత్ర = మత్తకోకిలవృత్తం.

యింతపంత మదేలనే యిల జేమెరుంగని బాలుడా
కాంతసీ మదిగోరి వేడెను కంతు ముద్దుల పుత్రుడా
చింతనొందిన నీకు దోషము జెందునా పలుకింతటా
సంతసంబున నొప్పి పొన్పున సర్వసౌఖ్యములొందుమీ.

వృషా—తే. గీ. పరవనిత సంగమం బతి పాతకంబు
నను చు నాతోను నీతులు వినగబల్కి
నట్టివానికి నాపొందదెట్లు పొసగు
ముందు నీతు లవేనాయె మోహనాంగ.

(అనినవిని యనిరుద్ధుండు వృషానుగని)

అని=దర్వు=జనరంజని=ఆది.

తెలియకనే బలికితి తలిరుబోణి ॥ తెలి ॥ చలమూనదగునె పర
సాంగి సంగతేను ॥ తెలి ॥ యాతప్పుగాచి యింపుచూపుచూచి వాసెర
నిచ్చి హాయలుగనేలు చెలువ ॥ తెలి ॥

చిత్ర—(వుషానుగని)

తే. గీ. తెలియకను మున్ను బల్కిన పలుకులెల్ల
తప్పుగా నెంచవలదని యొప్పుకొనిన
వానినికఁ దరుచగఁ బొందు వన్నెలాడి
సురతసుఖమిడి యేలుము సుందరాంగి

వ. అట్లు సేయవేని బాణునితోఁ జెప్పి నిన్నిట్లు జేయింతునో జూడుము.

వుషా—ఆలావలదా కోమలాంగి. నేఁ గోరిన ప్రమాణంబు జేసునేమో తెలసుకొనుము.

చిత్ర—యేమయ్యా వింటివా యనిరుద్ధాభిధానా

అని—వింటి నందు కభ్యంతరమేమి చిత్రరేఖా తానే ప్రమాణంబు జేయుమన్నను జేసెదను.

(వుషా నవ్వుమోముతో యనిరుద్ధుంగాంచి
పాలన్నము చేతబట్టుకొని)

వుషా—యీ బాలన్నము బట్టి నన్నిన్నటికి బాయనని ప్రమాణంబు జేసెదవా.

అని—అహా యెంతటికీ దయవచ్చెను. (అని ముద్దొసంగినం గైకొని)

అని—యీ బాలన్నము సాక్షి పంచభూతముల సాక్షి నాప్రాణ ముండునంతవరకు నిన్ను విడవను.

(అని వుషాకన్య చేతులో చెయివేయుచున్నాడు.)

వృషా—నమ్మినీసామ్మయినదాన నేమయినా జేసుకొనుమూ.

(అని జేతులుబట్టుకొని తాను యనిరుద్ధుడు
పాన్పున గూర్చున్నారు.

(అనిరుద్ధుం గని.)

చిత్ర = దర్వు = హంసధ్వని = జంప.

కలికీబాలరసామి గాసికోర్వదుసుమీ చెలువబేలలాలసంబు సే
యుడాయు వేళమూ ॥కలి॥ తియ్యనైన మోవినిచ్చి దిద్దుకొనుము సరవ
రా సెయ్యలోనసీవురవ్వ జేయబోకురాదొరా ॥కలి॥

వచనం. మీకోరిక సాఫల్యమయినదిగదా యికజాగ్రతగా మెలంగుడు
నేను వెళ్లివచ్చెదను (అనిచిత్రరేఖ వెళ్లుచున్నది.)

సంవాదము ఉత్పలమాల.

వృషా—సామిసుధారసంబుగల చక్కని మోవినొసంగి బ్రోవుమా

అని—కోమలిపూలపాన్పునను కోరికదీరతమాష సేయుమా

వృషా—కాముని సాము సేయుమిక గ్రక్కున ప్రేమరసంబునొప్పగా

అని—భామిని పాట పాడుమిక పల్కులు చిల్కలగారవింపగా

వృషా = దర్వు = బేగడ = ఆది.

మోహనాంవిరులసరసమాడుము ముదముదలిర్పగను ఆహాయీబం
తులనటునిటు సేయుచు సమరసమయయుచిత గతులగలసిటు ॥మోహ॥ధీ
రవినుత సుకుమార మన్మధకుమార సారసారసాక్ష సుందరవర ॥మో॥

వృషా—ఆహామన కోరికలు నేటికిగదా సఫలమయినవి.

(అని యిరువురు చేతులుబట్టుకొని వెళ్లుచున్నారు.)

గద్య

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
నేందిందిరాయమాన మానసుండును కమ్మవంశ
పయఃపారావార రాకా సుధాకర నాగినేని
క్రిష్ణమచౌదరీతనూభవుండునునగు వెంకట
కవీంద్రప్రణీతంబయిన శృంగార
ఉషాకళ్యాణ నాటకమందలి
ద్వితీయాంకము
సంపూర్ణము.

శృంగార ఉషాకల్యాణ నాటకము.

తృతీయాంకము.

రంగము - బాణుని కోట్ట.

(బాణుడు కూర్చునియుండగా చోప్‌దారి ప్రవేశించుచున్నాడు)

మంత్రు లిరువంకల గూర్చున్నారు.

బాణు — హే మంత్రులారా!

కుంభాండుడు — యేమి బాణాసురేంద్ర మహారాజ

బాణు — మద్భేరి శబ్దంబు కర్ణరంధ్రంబులం జొచ్చినమాత్రమున తామరసపత్రముల వారిబిందువులు జారినతీరున నష్టదిక్పాలకు లాదిగా గల సమస్త సురబృందములు స్వర్గంబు బాసి యష్టదిక్కులకుం జని రంత నాకెనురాని బోరాడు కోరుకుం గానక తిరిగి తిరిగి వేసారి మదీయ సహస్రబాహుదండముల కండూతిబాయు నుపాయంబులేక మదనారిని కదనంబునకుం బిలచిన నతండు మహాత్మా నీకేతనంబెప్పుడు కారణంబుగ క్షోణీతలంబునం బడునో యప్పుడు నాసరిసమానునితో సమరంబు గల్గునని విని సంతోషాంతరంగుండనై వచ్చినవాడను మరి మనపురంబునగల విశేషంబులేమి.

కుంభాం — బాణాసురేంద్రా యుషా మందిరంబున కావలి యున్న

టులపలన నన్నియునుం దెలియును. యదె వాచ్చుచున్న వారలు.

(యిరువురు భటులు ప్రవేశించుచున్నారు.)

భటు—దండము బాణాసురేంద్రా.

బాణు—యేమిరా సమాచారము

భటు—అయ్యా! మీకు జెప్పుటకు వెరచుచున్నాము.

బాణు—పర్వాలేదు జెప్పుము.

చోప్‌దార్—అయ్యా మీకి యేం చెప్పాలె భటుల్ సుదర్ చేస్తుండా డి. తుమారా బేటీకి గరబం అయిందికో దొంగవాడ్ చేసాడకో వాడు గర్మేలో హైకతె తెలిసింది.

బాణు—చోప్‌దార్ నీమాటలవల్ల బాగా తెలియకున్నాము. (అని భటునిగని) నిజస్థితి యేమిటిరా భటాగ్రేసరా!

భటు—అయ్యా! తమరు దిగ్విజయార్థంబు వెళ్లినయది మొదలు మేము తిజాగ్రతగా యుషామందిరంబు గాచుచుంటిమి. యేమిచిత్రమో యామెగారికి గర్భం బేర్పడినయది. యొక సుందరపురుషుండును యామె నెడబాయక నున్నవాడు మీ చిత్తమునకు విన్నవించినార మిది జరిగినయది.

బాణు—కం. ఓరిభటాధిప వినుమా
చోరుండెట దాగియుండె జూచితివటరా

భటు— యో రాక్షసేశ్వరా మే
మూరయ మీ యుషా సౌధమందున యుండెన్

బాణు—ఓరి కుంభాండ తౌరాకి కూపకర్ణా వారి దీర్ఘరోమా వోరి మర్కటాక్ష మీకీ తక్షణంబున జని యాచోరుని మర్దించి క

ట్టుకొనిపోదు.

కుంభాం—చిత్తము రాజా!

(అని మంత్రులు భటులు వెళ్లుచున్నారు.)

చోప్—బాణాసురేంద్రా సలాం మీభటుల్కి మంత్రుల్కి వప్పంగ తన్నినాడ్ దొంగవాడ్ అహావాడు నాకు పిక్కా లేదు. గల్లీలు షేషేటందుకు మాకీ రావద్ వాడ్కి షట్లాలే షేగి అవు మరాజ్.

బాణు—అలాగైన పోవుదము రమ్ము.

(అని బాణుడు చోప్దార్ వెళ్లుచున్నారు.)

రంగము వృషా మహల్.

(అనిరుద్ధుండు ప్రవేశించుచున్నాడు.)

(బాణుడు ప్రవేశించుచున్నాడు.)

అనిరుద్ధుంగని కోపముగా

బాణు—(తనలో) వీడే దొంగ అని

బాణు—తే.గీ. యెవ్వడవురోరి దొంగ మాయింటనిలచి
పట్టవచ్చిన భటులను మదమడంచి
వదరు బెదురును లేక నా యెదురనిలచి
యేమిజూచెదు నీదుపేరేమి. జెపుమ.

అని—తే.గీ. ఎవ్వడనుగాను నీవు నన్నెరిగితేని
దొంగనుం గాను. మీచిన్నదొరను జూడు.

వా బాక్ష యుషాకన్య వరసుఖుండ
నన్యుడనుగాను మామ నీయల్లుడనుము.

బాణు—యేమిరా యింతభయంబులేక మాటలాడెదవు.

అని—భయమేల మామగారు.

బాణు—నీపేరేమి

అని—నాపేరనిరుద్ధుడు

బాణు—భవజ్జనకుని నామంబెయ్యది

అని—మన్మథుండు

బాణు—మన్మథుండు ముక్కంటిమంటచే భస్మమై పోయినాడుగదా

అని—ప్రద్యుమ్నుండై జన్మించి సింహత్రుండను శంబరాసురు వధించు
టెరుంగవా మామా

బాణు—మీతాత పేరేమి

అని—శ్రీకృష్ణుండు మామగారు

బాణు—నీవిచ్చటికిం జనుదెంచి యెన్నినాళ్లాయెను

అని—నాల్గునెలలాయెను మామా

అని—యిచ్చట యిన్నిదినంబులేలయుంటివి వెళ్లక

అని—మీపుత్రికనుం బంపించిన నిపుడే వెళ్లిపొయ్యెదను మామా

బాణు—(కోపముతో)

కం. గొల్లడవై నామొకటను
యల్లరికిఁ లేచి నీదు యల్లుడనంగాఁ
జెల్లునె, నీకిది మదమా
గొల్లడ నినుబట్టి కట్టికొట్టెద గనుమా.

(అని నాగపాశబద్ధుం జేసి)

ఓరోరియనిరుద్ధ యిప్పుడు నాచేనాగపాశ బద్ధుండయినాడవు గదా యిత్తరి నాచేతికి త్రిచే తుత్తునియలు గావించినను గాచువారలుగలరా సహస్రబాహుబల పరాక్రమ ఘోరాకారా గంభీరశూరుండనని భీతిందలంపక చోరుండవై రాణివాసంబునకుం జొచ్చిన నిన్ను వధించక మానుదునె యిదేకరవాలంబున ఖండింపబోవుచున్నాను.

(అని బూనుచున్న బాణునిపాదంబులపై నుషాకన్యబడి లేచి)
(యుద్ధంబు గానిలచి కౌంగలించుకొని)

ఉషా = పర్జ = హిందుస్తాని = ఆది.

హేజనకా నామనవిని వినుమా మారసుతుని విడుమా రాజేశత్కుని పౌత్రుని ద్రుంచుట ధర్మముగాదుసుమా తొలి నాజన్మఫలితంబిది గాన ననుజంపుగాని । హేజ॥ కరుణమదిన్ లేక సరసులపై కఠినపడి జనదగునే మదివరించి నేరావించితిపతిని వల్లనుదప్పేమి ॥హేజ। కోరులకు దూరమునేయుమా పాపరా ॥అలల కారుణ్యాత్ముఁడవై॥హే

బాణు—(తనలో)

తే. గీ. ఆడబిడ్డలుగని వారియందుచెడ్డె
నడతలంచేగల్గు యపకీర్తి జాపటకన్న
సంతతియు లేనిదే సుఖవంతమనుచు
నార్యులనుమాటలయ్యెరో యనృతమగునె

(అని యుషాదిక్కుగని)

తే. గీ. కొమ్మకన్యత్వమల్లరి గోలుపుచ్చి
కులమువారిలో తలవంచు కొనగజేసి

వాసిమసిజేసిజగము నాదటంచు
ప్రతిమలాడగ జెల్లునె యతివనీకు.

వ. వివాహంబు గాని యొక్క లిట్టియుపకారంబు కొనర్చిన వా ఙ్మమన్నింపవచ్చునె యుషా.

ఉషా—వ. యిదినాయందే గలదా లోకమందెందును లేదా యేమో

తే. గీ. అలకకుంతల పాంచాల రాజాత్మజయును
కుంతియును కన్యలైయుండ కొడుకులనుగ
నరే మరేమియువారి జనకులకేమి
యపయశముగల్గె జెల్పుము యుయ్యానేడు.

వ. వివాహంబుగాక యేనేమి యపకారంబొనర్చితి దానను గాను కరిణాయంబులలో రాక్షసగాంధర్వంబులు ముఖ్యంబులుగాన నన్నితండు గాంధర్వంబునం జేకొనియె దీనదోషంబు లేదు నేను రప్పించుకొనిన వచ్చినవాడుగాని తనకైతానరుదెంచినవాడుగాడు గాన యితండు క్రమంబు నకుపాత్రుండుగాడు నన్ను వధించినను వధింతువుగాని నా ప్రాణంబుండ యితనివధించుటకర్తవ్యంబుగాదు స్వయంవరంబు వధూవరులకన్యోన్యానురాగంబు కల్పించుగాని వేరుగాదు మనవంశాచారప్రకారంబు నేనితని నన్నితుండనువరించెను మీరు కోపముంచుటకు నవకాశంబు లేదు మమ్మురక్షించుము.

(అనినవిని బాణుండు కోపముడిగి)

బాణు—అరేచోప్దార్ యిప్పటికియీతప్పుగాచితి వెనుక విచారించెదను యీయనిరుద్ధుని కారాగృహంబునుంచుము.

చోప్దార్— చిత్తం చిత్తం.

(అనిన వినిబాణుండు వెళ్లుచున్నాడు.)

చోప—(అనిరుద్ధునిగని) ఆహా సిద్ధమునివి హాయముహారాజ చేతికి ని ఘాతటప్పించుకుంటా ఘోషా సెరికా హోయి బందిఖానాకు ఒగేలిత్రు

(అనిరుద్ధుడు వెళ్లుచున్నాడు ఉషా వెళ్లుచున్నది.)

రంగము బందిఖానా

(చోపదారు అనిరుద్ధుని బందిఖానాలో ప్రవేశపెట్టుచున్నాడు.)

అని—(తనలో) దర్బా = ఆదితాళం.

కన్నడసేయకూని నన్ను గావరా పన్నగతల్ప యాపద్బాంధవ నావయి ॥కన్న॥ మలయమారుతము గాని కారాగృహమున నిలువజేసి తివి చలమేలరనాయయి ॥కన్న॥ మోహనాంగియుషా ముద్దులాడిని బాసి చేహామించెను గాని దేవదేవనాయయి ॥కన్న॥ తోడిదెచ్చినయాచిత్రరే ఖమాయలాడినదుగుటకు జాడలేదాయె ॥కన్న॥ అరభీతిమాన్పుమాధ వా కేశవా హరినేరనమ్మి తిరసామినాయయి ॥ కన్న॥

ఉ॥ పాటలగంధి మోహమున పయ్యెదకొంగు తొలంగిజేసి రా
మేటియటంచు చిత్తరువు మెల్లడకింటికిదీసి పాన్పుపై
నూటిగ ముగ్గలుర్ సమయ నూత్రముల భ్రమలన్ జెలంగుయా
లోటినిగూడినట్టి వర భోగముగాకు మరన్న డబ్బునో.

చ. కపురపుతావి వీడియము గైకొని పైకొని కౌనుద్రిప్పుచున్
నఖరిమితౌనురాగమున నాడుచు బాడుమటంచు ముంగురుల్
లపవముసొంపుగప్పు జనరాలు ముదంబున జేసినట్టి యా
యుపరతిసౌఖ్యముల్ దెలుప నుర్విమనోజుజకైన శక్యమే.

తే. గీ. ఋతులున త్రురుజవ్యాజ పరిమళింప
మోవివిందులచేనాకు మోహమంత
ధారబోసినవరహాల తలిబబోణి
చెలిమిబాసిన విధినెట్లు దలుపవచ్చు.

ఉ. తప్పొనరించెనంచు నను దండనజేసిన బాణుడా యుషా
మొప్పులకుప్పనుం నను యుంచుటధర్మముగాని జైలులో
నొప్పిదమంచు నన్నొకని నుంచుట ధర్మమె కంసమర్దనా
యెప్పటి కీవదిక్కు మరి యెవ్వరు బ్రోతురు దీనవర్ధనా.

(యుషాప్రవేశించి యనిరుద్ధుంగాంచి దుఃఖముతో)

యుషా=దర్వ=శంకరాభరణం=ఆట.

అకటాసుకుమార హా హా హా నాకారయికనెట్లుభరియింతు యీ శోకభారము ॥అక॥ నీనాతినీతల్లి నీతండ్రి నెడబాపి బాణునిచేనాగ పాశబద్ధునిజేసి ॥తక॥ యిటులజేసితినని యికనన్ను జూడవో యెటులసేయుదునా ప్రాణేశా యేమిదోచ ॥దకటా॥

వ. హా! ప్రాణవల్లభా! నీగాంభీర్య శౌర్య ధైర్యంబులు నేడెందుబోయె అయ్యో పున్నమనాటి వెన్నెలవలె ప్రకాశించు నీ నగుమోము రాహుగ్రమింగిన చంద్రబింబంబువలె కళా విహీనంబయ్యె నెయ్యెడ నిన్ను జూడ నాకు దుఃఖాంబువులు సాగర తరంగములవలె వచ్చుచున్నవి. మల్లెపూవల్లుల బంధించిన గంద నీమేను నాగపాశబంధంబున నెంత పరితపించెనో నాథా నన్నుగడిగదా నీ కిన్ని బన్నములు సంభవించినయవి

(అని కన్నులనీరు దుడుచుకొనుచున్నయది.)

(అనిరుద్ధుండు వుషాను గాంచి)

అని—మనోహారీ దుఃఖింపకు విధికృతంబు దప్పింప మనదరంబా.

యుషా = శార్దూలము.

ప్రాణేశా నినుబాసి యోర్వగలనా ప్రారబ్ధ కర్మంబునం
ప్రాణేశా యిటు లెంతకష్టమొదవెఁ బాణుండు బంధింపగా
ప్రాణేశా మది కేమిదోచనోకొ నా ప్రాప్తంబు యిట్లుండెగా
ప్రాణేశా మరి యేయుపాయమున నీబంధంబు దప్పించెదన్

అని— తే. గీ. వసత యెంతటివారికి వశమె పూర్వ
కర్మఫలమును వారింప గతదినముల
రామలక్ష్మణు లా రణభూమి నాగ
పాశమున గట్టుబడిరని పలుకవినవె.

న. యేరికయిన కాలానుసారంబయిన కర్మఫలంబు. దప్పదు. నీవి
పుడుదుఃఖింపనేల బాలామణి

(అంత వుషా బంధిఖానా కాపరిని జూచి).

యుషా—వ. ఓకాపరి యీ షడ్రసోపేతాన్నము నాపతికి బెట్టుకొనని
నిమ్ము.

బంధిఖానకాపరి—వ. యుషామణీ! యేలా నీ యిష్టంబాయిన యన్నం
బుబెట్టుటకు మాకు యుత్తర్వు లేదు. యవలనుండుము.

వుషా—అయ్యా యీయన్నము బెట్టనిచ్చితి రేని మీకీ బన్నసర మిచ్చె
చున్నాను.

(అని యొసంగిన బన్నసరము గైకొని)

బంది—యిక నీయిష్టంబయినట్లు పెట్టుకొనవచ్చును. మాకు సొమ్ము
వచ్చుట ప్రధానము.

(అని వుషాను లోపలికి వదలి వేశినాడు)

బంది—యుషా! యింతాలస్యంబయిన మాటవచ్చును త్వరగా వెళ్లుము.

తృతీయాంకము.

(అనిరయుషా వెళ్లుచున్నది.)

బంధిఖానాకు, బీగము వేశి కాపరియు, వెళ్లుచున్నాడు.)

గద్య

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
నేందిందిరాయమాన మానసుండును, కమ్మవంశ
పయః పారావార రాకా సుధాకర నాగినేని
క్రిష్ణమచౌదరీతనూభవుండునునగు వెంకట
కవీంద్ర ప్రణీతంబయిన శృంగార
ఉషాకళ్యాణ నాటకమందలి
తృతీయాంకము
సంపూర్ణము.

శృంగార ఉషాకల్యాణ నాటకము.

చతుర్థాంకము.

రంగము - మహల్.

(బలరామ కృష్ణాంగనల కొల్వు.)

(అందరు గూర్చునియున్నారు.)

(రుక్మలోచని ప్రవేశించి కృష్ణుంగాంచి)

రుక్మ— వందనము. కృష్ణదేవ.

కృష్ణు— దీర్ఘ సుమంగలీభవ.

రుక్మ— బేగడ—జంపెతాళము.

శ్రీ కరధరధరధరధరభూ వరవర హేమాంబరధరణా మురదాన వ హారమాధవ సురనుతచరణకమల శ్రీ ॥కర॥ ధీరధీరసుకు మారాకారా సారసారసాక్ష సదయాశ్రీ ॥కర॥

వ. హే గోపాల, చూడామణీ! భవత్పౌత్రుండును మత్ప్రాణసఖుండు నగు యనిరుద్ధుని జాడ నాల్గుమాసములనుండి తెలియలేదా.

కృష్ణు— తెలియలేదమ్మా!

రుక్మి — నేనపుడె శయ్యనుంచి తెల్లవారుసరికి యదృశ్యమయ్యెనని దె ల్పితినిగదా మీరాతు వానిజాడ విచారించకుండుటకు కారణం బే య్యది.

కృష్ణు — అమ్మా! రుక్మలోచనీ నీవింత యవసర పడవలదు మాకుమా త్రము మతనియందు ప్రేమ లేదా విచారించుచున్నాము. సాధిం తుముగాని విశ్వసింతుమా దుఃఖింపవలదు నీ వేగుము.

రుక్మి — తే.గీ. దేవకీనందనా నాదు దేవుడయిన
ప్రాణనాథుని నెడబాసి బ్రతుక జాల
గాన మీ నేర్పుతనమున వారి నిటకు
దోడుకొనివచ్చి నామది దుఃఖముడుపు

కృష్ణు — అమ్మా దుఃఖింపవలదు యవశ్యము దోడ్కొనివచ్చి నీ నాథు ని నీకొప్పగింతుము నీయంతఃపురంబునకు జేరుము.

(అనిన విని రుక్మలోచని వెళ్లుచున్నది. కృష్ణుడు బలరామునింగని)

కృష్ణు — బలరామన్నా

బల — యేమి కృష్ణా.

కృష్ణు — మన యనిరుద్ధునిజాడ తెలియలేదుగదా.

బల — మన యనిరుద్ధుం డేవయ్యారితో సయ్యాటలాడుచున్నవాడో

మన్మథుడు — మనవా డాలాటిపనులకు బోవువాడు గాడే

కృష్ణు — శ్రీ జనంబులపయికి జనకుం డెంతమాత్రము జనడో తనయుం డంతమాత్రము జనడు వానిగుణం బీ వెరుంగుదువా యేమి.

మన్మ — మనపసిబిడ్డ నైన నాయెరుంగని దెద్ది

కృష్ణ—విరహాజనంబుల మనం బెనంగుదావుగాని యన్యజనంబుల మనం
బేమి గుర్తెరుంగుదువు

బలరా—మీ వివాదమేల నారదులవా రరుదెంచుచున్నవారన్ని యు
దెలుపగలరు మీ రూరకుండుడు.

(నారదుడు ప్రవేశించుచున్నాడు.)

బలరామ కృష్ణ మన్మథులు—వందనము నారద మునీంద్రా.

నార—వర్ధిల్లుడి బలరామ కృష్ణ మన్మథులారా!

కృష్ణ—యీ రత్నపీఠం బలంకరింపుడు.

[అనిన నారదుడు గూర్చున్నాడు]

కృష్ణ=దర్బా=జంఝూటి=రూపక

మృదునాద విద్యావిశారదనారదవినవయ్యా నుదినంబీ వేళమిమ్ము
జూంచితిమయ్యా ॥మృదు॥

నారదుని=దర్బా.

నందనులకు క్షేమమేన నందనందనా బృందావన లోలబాలబృంద
పాలనా ॥నంద॥

కృష్ణ—అంతా శుభంబుగానే యున్నాముగాని.

శ్లో హర.

నారద యేమనిదెల్పుదుమయ్యా నాల్గునెలలనుండి
మా రనందనునిగానక యుంటిమి మదిలో దిగులొంది

త్రిలోకసంచారులు మీకంతయు తెలిసియుండగలదు
తెలిపియుమా కోరకెల్ల మాన్పుసందేహము బాపలదు

నార— వ. మహానుభావా! మీరు సర్వజ్ఞమూర్తులయ్యును నావలననే తెలియవలయునంటిరేని వినుండు.

శో మా ర.

కాయజ జనకా రాధాలోలా కరుణాంబుధి శౌరి
మీయనిరుద్ధుని చిత్రరేఖయను మిన్నగు మాయలమారి
మచ్చుజల్లి గగనమార్గమున బిరాన మన్నని యెత్తుకపోయి
మెచ్చగ బాణుని కుమారి సయ్యాలో మెదలకనుండినదోయి
ఆపడకనుబాణుమన్నమగర్వం బమరించిన బాణుండు
కోపమున నాగపాశమునగట్టి గుందగజేసెను ముందు

వ. యిప్పుడనిరుద్ధుని కారాగృహంబునందుంచినవాడు మీరు శీఘ్రంబుగా శోణపురికేంజని మదోన్మత్తుండగు బాణునిజయించి వానిని వదలించుకొనిరండు యిది మీకెరింగించుటకే యిటువచ్చితి నేను వెళ్లి వచ్చెదను. (అని వెళ్లుచున్నాడు.)

కృష్ణ— (బలరామునింగని) బలరామా వింటివా రాక్షసకదంబకమును శిక్షయొనర్చుటయందు దక్షులమని మనల సేమాత్రంబును లక్ష్యంబుసేయక బాణుండు బాహుబలగర్వంబున మన పౌత్రుని కారాగృహంబునందుంచిన వాడిక నాలస్యంబేల చతురంగబల సమేతంబుగా శోణపురిపయికి సంగ్రామరంగమునకు బోవుదము రండు.

బల— శీఘ్రముగా వెళ్లవలసినదే.

[అని అందరు వెళ్లుచున్నారు]

రంగము

బాణుని కోర్టు.

(బాణుడు కూర్చుని యున్నాడు)

(చోప్‌దార్ నిలబడియున్నాడు)

నారదముని (వీణమీటుచు) ప్రవేశించుచున్నాడు

దరువు=హంసధ్వనిరాగం=రూపకము

మదికికరుణ రాదదేమి మాధవాపరాత్పరసీ ॥మది॥ మదనజనక సదయవరా మాంపాలయ శ్రీకరసీ ॥మది॥ దానవహరణా సుజనా దరణా సురసేవితసీ ॥మది॥

బాణు—చోప్‌దార్ హజారమందేమిసమాచారము.

చోప్—సూసీసెప్తలా

(అనినారదుంగని)

చోప్—మీకీయెవరు

నార—మీకీయేమిటిరా నారదులవారువచ్చియున్నారని బాణునకెరుగింపుము.

చోప్—నారిగాడ్ వచ్చియున్నాడనిపేస్పేది.

నార—ఛీ యూలాగాదు నారదముని వచ్చినాడనిజెప్పుము

చోప్—అన్నీమాటలుసేస్తుండావ్ నాకీయెట్లాచెప్పాలే

(అనిబాణునిఁగని)

చోప్—మహారాజ్ మీకీ యేమిచెప్పాలె

బాణు—యేమిరాయది

చోప్—నారదబ్ మునీశ్వరను వచ్చినాడ్ మీకి చెప్పాలె మాటల్
సేసినాడ్.

బాణు—నారదులవారు వచ్చినారా రేమిటి

చోప్—ఆ అదిమాట

బాణుడు (వీరంబుడిగ్గి యెదురుజని) మునీంద్రా వందనము
దయచేయుము.

నార—దయచేయడమున కేమి లే

బాణు—అదియేమి మునీంద్రా.

నార—అది యేమిటియా నిన్న నేను ద్వారకానగరంబునకుం బోయి
యచ్చటనుండి యిచ్చటికి వచ్చుచున్నాడను.

బాణు—విశేషంబు లేమి

నార—విశేషమా నీ వనిరుద్ధుని కారాగృహాబద్ధుని జేసినావని విని
యాగ్రహంబున శ్రీకృష్ణుండు బలరామ యుతుండై చతురంగ
బలసమేతంబుగా నీపురంబుపయికి సమరంబు సల్పవచ్చుచున్న
వాడు నీవు యుద్ధంబుసేయుదువో లేక లోబడి యనిరుద్ధు ని
చ్చెదవోయని తెలియవచ్చితి.

బాణు—ఆహా మునీంద్రా! బలి దైత్యువకుంబుట్టి దిక్పాలకులం గొట్టి

ధరాధిపుల చరబెట్టి జగజ్జెట్టియగు ముక్కంటిపాదంబులం బట్టి యదువులకు లొంబడి యనిరుద్ధు నిశ్చాదనా కదనంబునకే కదలు వాడను.

నార—శే షైవవాడవు శహబాష్ నాకదియె సంతోషము.

(అని వెళ్లుచున్నాడు).

బాణు—(చోప్ బారింగని) వోయిచోప్ దార్

చోప్—అయ్యా మహారాజ్.

బాణు—మన సైన్యములను యుద్ధంబునకు బురికొల్పుకొని రమ్ము మరి నీవు వస్తాదువుగదా ముందునిల్వుము.

చోప్—మహారాజ్ నాకీ షెవుతాన్ వినండి నేను మున్ను బలెబలె కు స్తీల్ కొడతాబో లేదు ధంఖు స్తి చూట్ కు స్తి సేషానుగాను యిపుడు మరిషిపోయినాను బ స్తిమీద సవాల్ మాబావమరి దీ కు స్తీ బాగాచేస్తాడ్ పిల్సుకొని వస్తాక్ సలాం మహారాజ్ (అని తనలో) షెడితే తింటాం బెట్టుగా యుంటాంగాని బడా యిక్కపోయి పాణాన్కి బోగొట్టుకు టాం లడాయి అటో యిటో అయిందాక యింటోనుంచి బైటికిరాక్.

(అని వెళ్లుచున్నాడు)

(భటులు ప్రవేశించినం గని)

బాణు—ఓరె రక్తగోమా వోరె రక్తనేత్రా

భటు—అయ్యా యేమియాజ్ఞ

బాణు—రామకృష్ణులు సమరంబునకు వచ్చుచున్నారట మీరు సకలాయుధపాణులై యుద్ధంబునకు వెడలుడు.

భటు—చిత్తము.

(రత్నవల్లి ప్రవేశించి బాణుంగని)

రత్న—ప్రాణేశా మీరెచ్చటికి ప్రయాణసన్నాహం బగుచున్నవారు.

బాణు—సతీ ప్రయాణసన్నాహంబుగాదు. బలరామకృష్ణులపయికి యుద్ధసన్నాహంబునకు

రత్న = దరువు.

మానుమానుము ప్రాణనాథ మాధవునితోనుపోరు ।మాను॥
మాననీయు డరి మర్దనుడు యని వానిగెల్వజాలవు ॥మాను॥

బాణు=దరువు=భారువ=అది.

మానమానసే మందగమన మాధవునితోనుపోరు ॥మాన॥
మానినిమణీ పోరు మానుమని నాతో మాటలాడనేరవు ॥మా॥

రత్న—గోపాలకృష్ణుండు బాలప్రాయంబుననే పూతనం బరిమార్చెనుంగదా

బాణు—స్త్రీ నిజంపుటది యొకఘనమా ఘనవేణీ

రత్న—చిన్నతనంబుననే మద్దులగూల్చుటయైనం దెలియదా

బాణు—మాకుల బడద్రోయుట యదియొక మహాత్యంబేనా చానా

రత్న—మత్స్య కూర్మ వరాహ నారసింహ్వ వామన పరశురామ శ్రీరామ బలరామ బౌద్ధావతారంబులెత్తినయది విష్ణుదేవుండగు యీకృష్ణుండే గాదా భూభారంబు వారింప నవతరించిన మహానుభావుండుగాన

రత్న — కం. వానిపాదముల పయిబడి
ప్రాణంబులు గాచుకొనుము ప్రాణేశసదా

బాణు — దానవనాశనుడగు హరి
చానా నన్నెట్లు బ్రోచు శత్రుండనకన్

రత్న — బ్రోచును.

బాణు — యెట్లు.

రత్న — పగవాని పుత్రుండగు ప్రహ్లాదుని పగవాని తమ్ముండగు విభీషణుని గావలేదా హరి శరణుజొచ్చిన నిన్ను నట్లే బ్రోచును

బాణు — కం. ముక్కంటి పాదములకుం
మ్రొక్కుడు నే దైన్యమునను మురహరి కెటులన్
మ్రొక్కుదు, తుచ్ఛపుమాటలు
పెక్కులు నాకడ నీవు ప్రేలక పొమ్మా

రత్న — హరియైన నేమి హరుండైననేమి శ్లో. శివస్య హృదయంవిష్ణుః విష్ణోశ్చ హృదయం శివ యనుసంగతిని గుర్తెరింగిన నీకు ఘుతద్వేషమేల యొకవేళ యున్నను సమయోచితముగ మార్చుకొనవలదే? గాన హరుడే హరియని నమస్కరించి సమరంబు మానుము.

బాణు — కృష్ణుచే గెలిచిన కీర్తియు బాలిసిన మాహాత్మ్యంబునుం గలదు నీమాటలు చాలించిపొమ్ము

(అని యదల్చిన రత్నవల్లి వెళ్లుచున్నది)

(బలరామకృష్ణులు ప్రవేశించుచున్నారు)

(ఈశ్వరుండు నంది నెక్కి ప్రవేశించుచు బాణుంగని)

ఈశ్వ — బాణాసురేంద్రా"

బాణు — యేమిశంకరా వందనం

ఈశ్వ — కృష్ణునిగెల్చివచ్చెద నీవునిల్వుము.

బాణు — చిత్తము.

(అని బాణుండు వెళ్లుచున్నాడు. కృష్ణుని గాంచి)

ఈశ — ఓయికృష్ణా మద్భక్తుండని లేశంబయిన నెన్నక వచ్చితివా
నను గెల్చవగదా నాభక్తుం గెలియన తానరమ్మా.

కృష్ణ — రమ్మానెదవు రజితగిరి నివాసము గాదు యిది రణరంగ ఘోరము.

సంవాదం * దరువు * ఆనందభయిరవి * ఆది.

ఈశ్వ — గొల్లడ యేమని బల్కెదవు గొంకగ నాయెదుట నిలువు ప్రల్లదా
ముజ్జెల్లదునీ బొల్లులుకల్లలుగా జేసెదనిటు ॥గొల్ల॥

కృష్ణ — కులములేనివాడవునీవు యదుకులమునుయాక్షేపించెదవు యిలా
లోనూరును లేక తెలికొండను నిలిచియున్న దొరగవా ॥కుల॥

బాణు — దూరుచుబహుగా ప్రేలెదవు తొయ్యలులతో నవ్వులగావు
ఘోరమహా సమరమిది జారాపరువులు బారక నిల్వుము ॥గొల్ల॥

కృష్ణ — పరువుదోలభస్మాసురుడు బాధింపగ వెళ్లుచునపుడు హరిహరి శ్రీ
హరియనుచు మొరవిని నే కరుణించిన దొరగవా ॥కుల॥

ఈశ్వ — ఆవగల్భంబులేల నాలంబున నాతోడ దొడరిగెల్వుము.

కృష్ణ — యేయుపాయంబునయిన నినుగెల్చువాడనని ముమ్మాటికి
మ్మనుము.

ఈశ్వ—సీ. దొంగవై నీట మునింగినకూర్మమై
గోత్రంబుక్రిందను గుదురుకొనిన
సూకరంబై ధరజొచ్చిన పంచాస్య
యాకారమునుబూని యగుపడినను
వటుగువై పుడమిలోపల బిక్షమెత్తిన
ధరణీసురాకృతి ధరదిరిగిన
కపులనుగూడి లంకాద్వీపమీగిన
వదరక బుద్ధరూపమున నున్న
తే.గీ. చెలులచీరెలుగొనిపోన్న చెట్లపయికి
నెగిరి మొక్కించుకున్న నిన్నేలవిడతు
కాలవహ్నిసమత్వ మకాలవహ్ని
కాల్చినిను గెల్చి బాణుని గసిదుడంతు.

కృష్ణ—తే. గీ. కాల్చువానికిమున్ను ప్రగల్భచేల
కంతుడనుగానవంగుని గాను జేయు
దేవకీదేవిపుత్రుండ ధీనుతుండ
నాదుసంమోహనంబిది యాదుకొనుము.

(అని సమ్మోహనాస్త్రంబేసిన నీశ్వరుడు నందిపైమూ
ర్ఛిలుచున్నాడు బాణుండు కృష్ణునింగాంచి)

బాణు—కృష్ణా యీశ్వరునిగాదు మూర్ఛనొందించుటకు నాతోడపో
రుము.

కృష్ణ—తే గీ. మూతిపయిమీసముండిన మొనకురాక
యింతదనుక నుసీవటకేగితోయి

గరళకంఠునిపాఱది గంటివోయి
నిలచిసమరంబునందున గెలువవోయి.

బాణు— తే॥ గీ. గెలువ కేమిరయులబలి యిలనుయాత్ర
మించినటుగాదు చెలుల లాలించినటుల
గాదు రాసంబుగాదు సంగ్రామ ఘోర
బలితనూజుండు బలుడని దెలియవోయి.

కృష్ణు— మత్తేభము.

బలిసూనుండనటంచుఁ బల్కెదవుసీ బాణాభిధానంబుని
చ్చలమై తేనిటునిల్చిపోరుమిఁక మచ్చక్రంబు చే నేయుమా
తులుధాత్రీవరులెల్లమెచ్చగను నారూఢంబుగానీదుచే
తులు వెయ్యిన్ మొదలంటద్రుంచెదనునాజో యుద్ధమున్ సేయుమా
(అని కరంబులు ద్రుంచినబాణుండు క్రిందఁబడుచున్నాడు.)

కృష్ణు—(కోపముతో)

కం॥ కరములు దెగిధారుణిపై
నొరిగితివిక నెట్లు లేచియురికెద విదుగో
పరచక్రంబుననీతల
దరిగెద నాకమునకరుగు దానవనాథా.

(అనిబూనిన యీశ్వరుండు మూర్ఛదేరి లేచి కృష్ణున కెదురునిలచి)

యీశ్వ— వ. మహానుభావా సర్వశక్తిసహితుండవు నీమహాత్మ్యంబెరుం
గక నెదర్చినబాణునకు నాల్గుకరంబులుండ నక్కినకరంబుల
న్నియు దెగి గర్వప్రాయశ్చిత్తంబయ్యె నితనిని రక్షింపుము ర
క్షింపుము.

కృష్ణు—సదాశివా! సుహృత్సరసుండవైన భవదీయసరససోక్తులాలించి బాణుని మన్నించితి నదింగాక మద్భక్తుండగు ప్రహ్లాదుని వంశంబునందు జంపకుండునట్లు నృసింహావతారంబున వరంబొసంగియుంటిగాన నితనింగాచితిని.

(బాణుండుమూర్ఛదేరి లేచినాఁడు వానింగని.)

ఈశ్వ—ఓయిబాణాసురా యీశ్రీకృష్ణదేవుండు కరుణ మానసుండయి నినుమన్నించిగాచినవాఁడు గానయనిరుద్ధవుషాసుందరుల దెచ్చిపీరికిసమర్పించి హరికృపకుపాత్రుండవుగమ్ము.

బాణు—చిత్తముస్వామి

రత్నవల్లి (ప్రవేశించిపతింగని)

హా ప్రాణేశా గరితుండంబులంబోలు నీకరంబులు ధరగూలెనా మనోహరా.

[అని దుఃఖించుచున్నది.)

బాణు— తే. గీ. పొలతికరములుపో నేని పోనివగవకుండు హరికృప కేను పాత్రుండనయితి
మనయుషా యనిరుద్ధుల మాధవునకు
నర్పణము జేసిపుణ్యము నందుకొందు.

వ. గానవారలనలంకరించి దెమ్ము.

రత్న—చిత్తము.

(అనిరత్నవల్లి వెళ్లి యుషా యనిరుద్ధులతో ప్రవేశించుచున్నది.)

బాణుడు యనిరుద్ధునివుషాను కృష్ణునకు సమర్పించిముందునిల్పి వందనంబిడి)

హే కృష్ణా

బాణు, రత్న = దర్వు = బేగడ = త్రిశ.

దయయుంచుము ప్రియమెంచుముమద దానవహరణా నయముం చుము కరుణించుము కవి వందితచరణా ॥దయ॥ గిరిధారణామురమారణ సురపాలనాభరణా సరసావన జలజాసన స్మర సారసనయనా ॥దయ॥

బాణు—దేవా! మత్పుత్రికను భవత్పౌత్రునకొసంగి యీవధూవరులను దేవరవారికిసమర్పించితి యిక మముమరక్షింపుము మహాత్మా

కృష్ణు—నిరంతసర్వ సౌఖ్యంబులుంగల్గి వర్థిల్లుదురుగాక

(వుషా కృష్ణుంగని)

హే కృష్ణదేవా

కృష్ణు—యేమియుషా

వుషా = దర్వు = కాంబోధి = ఆది.

యేమందురోమాధవాయిక ॥యేమం॥ మామామ దనకుమా రూనకై న ॥న్నేమం॥ తండ్రిచేతులుఖండింప జేసేననిన ॥న్నేమం॥ సత్యా రాధానన్నకృత్యాముగాను ॥యేమం॥

కృష్ణు—వుషా నీవింతగా దలంపవలసినది లేదు రతీ మన్మథులు సత్యా రాధ రుక్మిణులు నినుమెచ్చి దీవించెదరుగాని నిన్నేమనరు మీ జననీ జనకు లాజ్ఞగొనిరమ్ము.

వుషా—చిత్తము స్వామి

(అని బాణు రత్నవల్లులం గని)

యుషా—వందనము జననీ జనకులారా! పోయివచ్చెదను!

జాంబ రత్న—వర్ధిల్లుము కుమారీ నీ నాథునియందు ప్రియవ్రతంబును
నత్తమామలయందు భక్తియు గలిగి చవతితో సరసంబుగా
యుండుము పొమ్ము.

(అనిరుద్ధుడు వుషా నమస్కరిచేయి వశరుబట్టుకొనియిర్వురువ కేసారి)

అని,వుషా—వందనములుకృష్ణా

కృష్ణు—తే.గీ. ఆయురారోగ్యమైశ్వర్య మతిశయిల్లి
పుత్రపౌత్రాభివృద్ధియు పొసగగల్గి
పాడిపంటలునంపూర్ణ ఫలితమొంది
సర్వకాలమువర్ధిలు జగతిమీరు.

యుషా—(కృష్ణునకు హారతిచ్చుచున్నది.)

దర్వు = బేగడ = యేకతాళం.

జయహారతి నయభారతి ప్రియసంస్తుతచరణా భయసంహృతి జయశ్రీపతి దయసన్మతీఘనా ||జయ|| సురవందిత కవిపూజిత మునిస్తుతపదాంబుజా గురుతరకరుణాబ్ధిరూపకోటిమనసిజా ||జయ||

శ్రీకృ—యిక మనమందరము ద్వారకాపురంబునకుపోవుదము రాండు.

(అని అందరు నిష్క్రమించుచున్నారు)

(సూత్రధారుడు ప్రవేశించుచున్నాడు)

సూత్ర—చ. మృగధరుసోదరీచవతి పేరుధరంబునుజేర్చిదాని వి
ల్లుగధరియించువానితన లోగిలివాకిటగావలుంచెనా

మగటిమిగల్గువానినుత మానసమందునగోరినట్టిమేల్
మగనికితండ్రితండ్రివర మంగళముల్నిడిబ్రోచునభ్యులక్

మత్తేభ గర్భ కంద సీసము.

విశరపద్మాధిప విశ్వసద్విలసిత
కారుణ్యమందార కామురారి
సుకరిపాలాబ్జజ సూనబాణజనక
గాంగేయచేలాన ఘూజనాప్త
బవరభీమాసుర బాహుగర్వితహర వై
కుంఠనారాయణ కాముకుంద
అమరరాజార్చిత యాగరక్షణహారీ
మాసీంద్రసంసేవమా ఘనాంగ

గరుడగమనార్తరక్షణ పరమపురుష
సత్యచరితభక్తవరద సాగరకృప
భవహృతబలసోదరసార కవిజననుత
సదమలగుణచయ హృదయ చరణకమల.

గర్భమత్తేభము.

కరపద్మాధిప విశ్వసద్విలసితా కారుణ్యమందారకా
కరిపాలాబ్జజసూనబాణజనకా గాంగేయచేలానఘా
వరభీమాసురబాహుగర్వితహరా వైకుంఠనారాయణా
మరరాజార్చితయాగరక్షణహరీ మాసీంద్రసంసేవ్యమా

గర్భకందము.

గరుడగమ నార్తరక్షణ
పరమపురుషసత్యచరిత భక్తవరద సా

నరకృపభవహృతబలసా
దరసారకవిజననుత పదమలగుణాచయా.

గద్య

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
వేందిందిరాయమాన మానసుండును కమ్మనంశ
పయః పారావార రాకా సుధాకర నాగినేని
క్రిష్ణమచౌదరీతనూభవుండునునగు వెంకట
కవీంద్రప్రణీతంబయిన శృంగార
ఉషాకల్యాణ నాటకమందలి,
చతుర్థాంకము,
సంపూర్ణము.

మావద్ద వెలకు దొరకు గ్రంథములు.

శ్రీరామజనననాటకము పోస్టేజిగాక	రు 0—10—0
శ్రీరామలీలానాటకము	1—6—0
శ్రీకృష్ణలీలానాటకము	1—0—0
శృంగారోషాకల్యాణనాటకము	0—14—0
చిత్రసారంగధరనాటకము	0—14—0
చెన్నకేశవశతకము	0—4—0
జగన్మోహనపదములు	0—8—0
హాస్యానందప్రదాయిని	0—8—0
హరిశ్చంద్రనాటకము పోస్టేజిసహా	1—0—0

ఈ గ్రంథముల టయిటిల్ పేజీయందు నాచేవ్రాలును నాముద్రయును గలిగియున్నవి. అలా లేనిపుస్తకమును పట్టుకొని నాకు తెలియజేసినవారికి బహుమతి యివ్వబడును.

సదరు గ్రంథములు కావలయువారు వంగవోలుతాలూకా అమ్మనబ్రోలుపోష్టుకు గ్రంథకర్తగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.